ఆంధ్ర సచిత్ర వారపత్రిక
18-1-61 ది గల సంక్రాంతిసంచిక
పాఠకులకు అత్యంతాకర్షణీయమైన
విశేషములతో వెలువడుచున్నది.
ఇప్పుడే మీ కాపీ రిజర్వు చేసుకోండి

Regd No. M. 1118

సంపుటం 47 సంచిక 277

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 10-1-1961 | THE ANDHRA PATRIKA - MADRAS | 6 పుటలు 7 నయాపైసలు

ఉచ్చ సదుపాయము
పెంటేజ్ మార్క్
(బెల్లో నా లేకుండా)
1. తీవ్రతను త్వరగా తగ్గించును.
2. వాడినతర్వాత గుండెలో మంట పోటు వుండదు
3. క్రమంగా వాడినచో జబ్బు తిరిగిరాదు
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు:
దాదా & కంపెనీ (ఆంధ్ర)
పోస్టు బాక్సు నెం: 181
విజయవాడ - 1.

ఐక్యసంఘటన రద్దుకాకపోతే క్రమశిక్షణ చర్య తీసుకోక తప్పదు

అధ్యక్షులు పళ్లంరాజు ప్రకటన

సంఘటన ఒకపార్టీకాదని, సంతకాల ఉద్యమం సాగిస్తున్నది తాముకాదని ప్రత్యర్థుల జవాబు

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 10: "ఐక్యసంఘటన సంక్రాంతి ఈలోపుగానైనా, మహాఅయితే ఈ నెలాఖరుకుగాని రద్దు కాగలదని ఆశిస్తున్నాను. అలా కాకపోతే నిబంధనలు ఉల్లంఘించినవారు తత్ఫలితాలను అనుభవించక తప్పదు" అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పళ్లంరాజుగారు పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఇవి ఇలా ఉండగా ఐక్యసంఘటన నాయకుడు, ఐక్యసంఘటన అనేది, ఒక పార్టీ కాదని, దానికి నిబంధనావళి వేరేమీ లేదని అయితే ప్రభుత్వ విధానాలు సరిగా లేనప్పుడు దానినిగురించి చర్చించడానికి కొందరు శాసనసభ్యులు కలిసి పార్టీ సమావేశాన్ని ఏర్పాటుచేయమని కోరే హక్కున్నదని వాదించారు.

నిబంధనలలో ఇంతమందిఅనికనీససంఖ్య నిర్ణయించబడిందేగాని గరిష్ఠ సంఖ్య అనేది పేర్కొనలేదని దానికి ఆక్షేపణ ఉండ నవసరం లేదనికూడా ఆయన అన్నారు. సంతకాల ఉద్యమం సంగతి ప్రస్తావించి, అధికార పక్షంవారే కొన్ని సంతకాలు సేకరిస్తున్నారని, ఎదురు ఆరోపించారు. ఇది కేవలం అసత్యమని శ్రీ అల్లూరి ఖండించారు. ముఖ్యమంత్రిఎడ, ప్రదేశ్ కాంగ్రెస్ ఎడ సంపూర్ణ విశ్వాసముతో వర్తించడమే అధికారపక్షం తాత్పర్యమని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రికి వ్యతిరేకముగా సంతకాలు ఉద్యమాన్ని, అధిష్ఠానవర్గము వారు నిరసించారు. ఐక్యసంఘటన రద్దుకావాలని ఆదేశించారు అని శ్రీ పళ్లంరాజుగారు చెప్పగా, భావనగర్ లో తాము ఎవరినీ కలుసుకోలేదని తమకు ఎవరినుంచీ ఎటువంటి సందేశములు రాలేదని ఐక్యసంఘటన నాయకులు అన్నారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకముగా, ఆయన మంత్రివర్గంలో ఉన్నవారెవరైనా పని చేయకుంటే వారిపై తగు చర్య తీసుకోవచ్చునని కూడా అధిష్ఠానవర్గము ముఖ్యమంత్రికి అధికారమిచ్చినట్లు ఈ సందర్భంలో తెలియవచ్చింది.

ఐక్యసంఘటన వ్యవహారాలనుగురించి శ్రీ ఢేబర్, బ్రహ్మానందరెడ్డికి ఒక లేఖ వ్రాసి, వెంటనే జవాబుకోరారని, ఆ లేఖ ప్రతిని శ్రీ సంజీవయ్యకు కూడా పంపారని తెలుస్తోంది.

ఈ సంక్రాంతి లోపుగానైనా, మహాఅయితే ఈ నెలాఖరు లోపలగానైనా ఐక్యసంఘటన రద్దుఅవుతుందని, కాంగ్రెస్ వారులంతా కలసి మెలసి పనిచేసే వాతావరణము కలుగుతుందని ఆశిస్తున్నానని, కాంగ్రెస్ వారు ఏకమైనప్పుడు వచ్చే ఎన్నికలలో నూటికి 70 స్థానాలు కాంగ్రెస్ పక్షం గెలుస్తుందని, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున పళ్లంరాజు భావనగర్ సమావేశంనుంచి నిన్న తిరిగి రాగానే అన్నారు. శ్రీ పళ్లంరాజు పత్రికా విలేఖరుల ప్రశ్నలకు సమాధానంగా ఇలా చెప్పారు.

"అధికారంలో ఉన్నవారని విమర్శిస్తున్న కాంగ్రెస్ వారు ఆరోపణలను వ్రాతపూర్వకంగా ఇమ్మంటే ఇంతవరకూ ఇవ్వలేదు. అయితే వ్యతిరేకవర్గము వారు చేస్తున్న చర్యలు గురించి అధికారంలో ఉన్నవారికి అనుకూలమైనవాగ్రూపాన్ని ఆరోపణలు ఇచ్చారు. వాటిని అలా ఉంచుదాం. కాంగ్రెస్ వారులంతా హృదయపూర్వకమైన మార్పు రావాలి. ఒకవంక మా ముఖ్యమంత్రి పదవి సంగతి ఏమిచేశావు అని అడుగుతూ, మరోవంక కూడు పదవి వ్యామోహం లేదంటే, ప్రజలు దాన్ని సరిగ్గానే అర్థంచేసుకోగలరు. మంత్రివర్గంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి, కార్యభారాన్ని పంచుకోడానికి కొందరు నలుగురిని విడుకోవాలని ముఖ్యమంత్రి గత పదిహేనవ పార్టీ మెంటరీ బోర్డు సమావేశానికి పూర్వమే వ్రాశారు. అది సకాలంలో తియ్యకపోవటానికి రాలేదని శ్రీ పంత్ అన్నారు. మంత్రివర్గ విస్తరణకు వారు అనుకూలురేనని అధిష్ఠానవర్గ అనుమతి లభించగలదని అనుకుంటున్నాను. ముఖ్యమంత్రికి వ్యతిరేకముగా సంతకాల ఉద్యమాన్ని అధిష్ఠానవర్గము నిరసించారు. ఐక్యసంఘటన రద్దుకావాలని కూడా అన్నారు. ప్రకారం జరుగుతుందనే లో బలాబలంగా వస్తుతూ గుర్తు ఆశిస్తున్నాను. లేకపోతే నిబంధనలు ఉల్లంఘించిన ఫలితం అనుభవించక తప్పదు."

మంత్రివర్గ విస్తరణ

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య జాతీయ అభివృద్ధిమండలి సమావేశాలకు 12 న ఢిల్లీ వెళ్లినప్పుడు మంత్రిమండలి విస్తరణ గురించి అధిష్ఠానవర్గంతో సమావేశములు జరపగలరని తెలుస్తున్నారు. భావనగర్ లో జేకేయాంగముంత్రి పండిట్ పంత్ తోనూ, యు.ఎన్. ఢేబర్ లతోనూ సంప్రదించి ఉన్నారు. వచ్చే పార్లమెంటరీబోర్డు సమావేశాలలో ఈ విషయమై ఒక నిర్ణయం జరుగుతుంది. భావనగర్ సమావేశం అనంతరం ఆంధ్ర కాంగ్రెస్ రాజకీయులలో నూతన అధ్యాయం ప్రారంభం కాగలదని ఆశిస్తున్నామని, తాము మంత్రివర్గాన్ని విస్తరించేటప్పుడు అది పిల్లి నంతవరకూ అందరికీ త్రిప్పికరంగా ఉండేటు తిమలో సంపూర్ణ విశ్వాసం ఉండేవారిని తీసుకోవలసి ఉంటుందనిముఖ్యమంత్రి చెప్పారు. ఐక్యసంఘటన నాయకులు ఆడిగారని గాక, మంత్రివర్గంలో రెండు ఖాళీలు ఉన్నందున, కార్యభారం కూడా హెచ్చుగా ఉన్నందున నలుగురిని మంత్రులుగా చేసుకోడానికి అనుమతిని కోరుతూ మని భావనగర్ లో తాము జరిపిన సమాలోచనలనుబట్టి, అధిష్ఠానవర్గము అందుకు అనుమతిస్తుందనే నమ్మకం ఉందని ఆయన చెప్పారు.

ఐక్యసంఘటనకు చెందినవారు సంతకాల ఉద్యమాన్ని సాగిస్తున్న సంగతి, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, అధిష్ఠానవర్గం నాయకులకు తెలియజేశారు. భావనగర్ సమావేశాల సందర్భంలో శ్రీయుతులు కామరాజ్, ఢేబర్ లు ఆర్థిక మంత్రి బ్రహ్మానంద రెడ్డిని పిలిపించి మాటాడినట్లు తెలిసింది. గత నెల 18 న పార్లమెంటరీబోర్డు సమావేశమైనప్పుడే, ఐక్యసంఘటన రద్దుకావాలని అధిష్ఠానవర్గం నిర్ణయించినట్ట. దీనిపై ఐక్యసంఘటననాయకునికి, శ్రీ ఢేబర్ బాబువ్రాస్తూ రాయపూర్ లో ఐక్యసంఘటన నాయకుడు ఇచ్చిన వాగ్దానానికి విరుద్ధంగా ఇంకా ఐక్యసంఘటన పనిచేస్తూ ఉండటం వాంఛనీయం గాదనీ, అంటే నే సంఘటన రద్దు కావాలని, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ప్రారంభించిన సంతకాల ఉద్యమం కూడా కట్టిపెట్టాలని కోరారట.

గుమాస్తా జీవిత చిత్రీకరణపై ఆక్షేపణ

తిరునల్వేలి, జనవరి 9: ఇక్కడి స్థానిక సినిమా హాలులో ప్రదర్శింపబడుతున్న కుటుంబ నియంత్రణానికి సంబంధించిన ఒక చిత్రంలో ఒక కలెక్టరాఫీసు గుమాస్తాను చిత్రించిన విధానం స్థానిక నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘ నిరసనకు గురిఅయింది.

ఈ చలనచిత్రంలోని కలెక్టరాఫీసు గుమాస్తా పాత్ర అనుచిత చిత్రీకరణను నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ఒక తీర్మానం ద్వారా విషయాన్ని ప్రభుత్వ దృష్టికీ, కలెక్టర్ దృష్టికీ మద్రాస్ లోని కేంద్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘందృష్టికీ తీసుకొని వచ్చింది.

నాన్ గెజిటెడ్ ఉద్యోగుల భావాలను కష్టపెట్టే విధంగా చిత్రీకరించడమేగాక అభ్యంతరకరమైన భాగాలను చిత్రంనుండి తొలగించేటట్లు చూడాలని ఈ సంఘం ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

చైనాకు చౌతిరుగు ప్రయాణం

రంగూన్, జనవరి 9: చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై బర్మాలో సుహృద్భావ వ్యాప్తి సూచనగా ఏడురోజులపాటు పర్యటించి నేడిక్కడనుంచి విమానంలో పెకింగ్‌కు బయలుదేరి వెళ్ళారు.

శ్రీ చౌ ఇక్కడ వున్నప్పుడు, గత అక్టోబరులో సంతకాలు చెయ్యబడిన చైనా-బర్మా సరిహద్దు ఒప్పందం యొక్క ధృవీకరణ పత్రాలను బర్మా ప్రభుత్వానికి సమర్పించారు. బర్మా ప్రభుత్వానుంచి అట్టిపత్రాలనేస్వీకరించారు.

అఖిల ఆసియా శాసనవైద్య శాస్త్రవేత్తల మహాసభకు హాజరయిన ప్రతినిధులకు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కర్మార్కర్ ఢిల్లీ విజ్ఞాన భవనంలో విందుచేశారు. కేంద్ర మంత్రిని, సోవియెట్ ప్రతినిధులు డా॥ ఐ. వి. బూడినిక్, డా॥ కే. సి. చౌధురి (మహాసభ అధ్యక్షుడు); శ్రీమతి ఎన్. ఎన్. గిరిగారినా సోవియెట్ ఆరోగ్యశాఖ సహాయమంత్రి ప్రభృతులను చిత్రంలో చూడవచ్చు.

అకాలీ ఉద్యమం విరమణ

తారాసింగ్ ప్రకటన: ఇక రాజ్యాంగ బద్ధమైన చర్య లనుసరించాలని నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 9: పంజాబీసుబా ఉద్యమానికి సంబంధించిన సమస్త నియమ నిషేధాలను పంజాబ్ ప్రభుత్వం రద్దు చేసింది కాబట్టి, తాముగూడా ఇకనుంచి ప్రదర్శనలు మొదలైన చర్యలను విరమించుకొని రాజ్యాంగబద్ధమైన మార్గాల ద్వారా ఆ ఉద్యమాన్ని కొనసాగిస్తామని శిరోమణి అకాలీ దళం నాయకుడు మాస్టర్ తారాసింగ్ ప్రకటించారు.

ప్రభుత్వం తీసుకున్న చర్యలపట్ల హర్షం ప్రకటిస్తూ, ఈ సమస్యను పరిష్కరించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ సద్భావాన్ని వ్యక్తం చేసి ఉన్నట్లు భావిస్తున్నానని విలేఖరులతో మాట్లాడుతూ ఆయన తెలియజేశారు.

అకాలీదళం, ఉద్యమాన్ని ఎన్నడూ ప్రారంభించలేదనీ ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలు, నిషేధాజ్ఞలే దీనికి కారణమనీ ఆయన అన్నారు.

ఈ నియమ నిషేధాలను ప్రభుత్వం తొలగిస్తున్నందువల్ల సహజంగా తమ ఉద్యమం గూడా నిలిచిపోతుందన్నారు.

అయితే పంజాబీ సుబా సాధించేవరకు రాజ్యాంగబద్ధమైన మార్గాల్లో తమ ఉద్యమం కొనసాగుతునే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ ఉద్యమ సందర్భంలో ఢిల్లీ అకాలీలు జరిపిన దౌర్జన్య చర్యలను ఆయన గట్టిగా ఖండించారు.

ఢిల్లీలో ఒక గురుద్వారానుంచి కొందరు అకాలీలు ద్రావిడం బజుటికి విరజిమ్మినట్లు ప్రధాన మంత్రి భావనగర్ లో తమకు తెలిపివున్నారంటూ యీ చర్య తమను తీవ్రంగా కలచివేసిందన్నారు.

పంజాబీసుబా ఉద్యమం ఏడువున్నర మాసాలువా ప్రస్తుతరూపంలో నడుస్తున్నది.

28 వ తేదీజరిగిన ఉపవాసదీక్ష విరమించిన పంత్ ఫతేసింగ్ తులాసాగా కోలుకుంటున్నట్లు తెలుస్తున్నది. సిక్కుల శ్రేయోభివృద్ధులను శ్రీ నెహ్రూ కాపాడగలరనే ఆశిస్తున్నానని తమ నిరాహారదీక్ష విరమించటంతోనే ఒకప్రకటనచేస్తూ ఫతేసింగ్ పేర్కొన్నారు.

పాక్‌తోపాటు మాస్టర్ తారాసింగ్ ఖండన

పంజాబీసుబా ఆందోళనను విరమింపచేయటంలో పాకిస్తాన్‌తో తాను లాలూచీ పడ్డట్టు, బాధ్యులైన కొందరు పంజాబ్ కాంగ్రెస్ నాయకులు, ఉన్నతాధికారులు, తమ అరెస్టు సమయంలో ఆరోపించిఉన్నట్లు మాస్టర్ తారాసింగ్ తమ ప్రకటనలో పేర్కొన్నారు. పంజాబీ సుబాను సాధించేందుకు వీరత్వాన్నాదరం దౌర్జన్యచర్యలు కొనసాగించనున్నట్లు అధ్యక్షుడు అయూబ్ మనుష్యులచేత 10 వేలమందికి గోరిల్లా శిక్షణ ఇప్పించటానికి ఒకవిధమైన ఒప్పందం కుదిరినట్లుగూడా పంజాబ్ కాంగ్రెస్ నాయకులు తెలిపి ఉన్నారన్నారు.

ఆరోపణను దర్యాప్తు జరిపించాలి

తమను దేశద్రోహిగా నిరూపించటానికి జరిగిన ఈ ఆరోపణలను గురించి తీవ్రవిధంగా దర్యాప్తు జరిపించేవరకు తాము పురోభివృద్ధి సాధించలేమని మాస్టర్ తారాసింగ్ విశదం చేశారు.

ఉరియపక్షాలకు ఆమోదయోగ్యమైన

కాంగోలో సమితి విఫలమైతే ఆరబ్ దేశాల సమష్టి చర్యలు

కాసబ్లాంకాలో రహస్య తీర్మానం: ఆల్జీరియా విముక్తికి తోడ్పడాలని నిర్ణయం

కాసబ్లాంకా, జనవరి 10: కాంగో, ఆల్జీరియాలలో తీసుకోదగు స్పష్టమైన చర్యల గురించి ఒక రహస్య పట్టికను ఆఫ్రికన్ అగ్రనాయకుల సమావేశం తయారుచేసిందని తెలియవచ్చింది.

ప్రచురణకాని కొన్ని అదనపు తీర్మానాలలో ఈ విషయాలు గురించి పేర్కొన్నట్లు అరబ్ పబ్లిక్ ప్రతినిధివర్గ సన్నిహితులొకరు చెప్పారు. పాట్రిస్ లుముంబా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సామ్రాజ్యవాదులు పన్నిన కుట్రను నాశనం చేయడంలో సమితి విఫలమయితే, అప్పుడు కాంగోలో ఏవో చర్యలు ప్రారంభిస్తారట.

ఆల్జీరియా గురించిన తప్పందంలో ఆఫ్రికన్ రాజ్యాలు ఎట్టిసహాయం అక్కడి జాతీయవాదులకు అందజేయాలో వివరంగా తెలుపుతున్నదని కూడా చెప్పారు.

ఆల్జీరియా జాతీయ విమోచన సైన్యానికి ఆయుధాలు, సైనిక నిపుణులతో సహా అన్నివిధాల సహాయపడాలని, అరబ్ ప్రజలకు, ప్రభుత్వాలకు ఈ తీర్మానంలో విజ్ఞప్తి చేసింది. అరబ్ భూభాగాలలో అట్లాంటిక్ సంధి స్థావరాలన్నీ తుడిచిపెట్టివేయాలని హెచ్చరించింది. ఆల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించాలని మిత్రదేశాలన్నింటినీ కోరాలని సూచించింది. సమితి ఆధ్వర్యాన ఆల్జీరియాలో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలన్న సూచనకు మిత్రదేశాలన్నీ ఆమోదం తెలుపుతు నిశూడా కోరింది.

ఈ తీర్మానంఖుణీలమలు చేయవలసిందిగా వివిధ సాంఘిక పార్లమెంటులను, ప్రభుత్వేతర సంస్థలు ఉంచేందుకు పార్లమెంట్ యూనియన్ జనరల్ కార్యదర్శి పంపించారు.

స్పెయిన్‌లో రైళ్ళ ఢీ: 23 మంది మరణం

బార్సెలోనా, జనవరి 9: ఇవ్వాళ ఉదయం శివార్లలో రెండు రైలు బండ్లు ఢీ కొనటంవల్ల 23 మంది చనిపోయారు. వీరిలో చాలమంది చిన్నపిల్లలు.

ఇంతకుముందు 17 కళేబరాలు బయటపడ్డాయి. కనీసం 24 మంది అయినా గాయపడి వుంటారని అధికారులు అన్నారు.

రెండుబండీలూ ఎలెక్ట్రిక్ ఇంజన్లు బలాబలంగా వస్తుతూ గుద్దుకొన్నందున చాలాపెట్టెలు తునాతునకలైపోయాయి. రెండింటి డ్రయివర్లు ప్రాణాలు కోల్పోయారు. ఒక బండిలోని కడపటి పెట్టెమాత్రం కదలకుండా పట్టాలపై నిల్చిపోయింది. అందులో వున్నవారంతా సురక్షితంగా వున్నారు. బార్సిలోనా ఫుట్‌బాల్ జట్టువారుకూడా ఆ పెట్టెలోనే వుండి ప్రమాదం లేకుండా బయటపడ్డారు.

కృష్ణాగోదావరి నదీజలాల వివాదం

ముఖ్యమంత్రి సంజీవయ్యకు, పబ్లిక్ వర్క్స్ మంత్రి అల్లూరికి హఫీజ్ ఆహ్వానం

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 9: కృష్ణా-గోదావరిజలాల పంపిణీతగాదా విషయంపై చర్చించేందుకు తనను, పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఆహ్వానించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడిక్కడ పత్రికావిలేఖరులకు తెల్పారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య యిలా చెప్పారు: 1951 ఒప్పందంపై న్యాయశాస్త్ర నిపుణుల అభిప్రాయం విషయమై కేంద్రప్రభుత్వంనుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాటి సమాచారము అందలేదు. ఈ విషయమై రాష్ట్ర అడ్వకేట్ జనరల్ తన అభిప్రాయము తెలియజేశారు. 1951 ఒప్పందం దృష్ట్యా ప్రస్తుత పరిస్థితిని పరిశీలించేందుకు నిపుణుల సంఘంను నియమించాలని కేంద్రం సూచన విషయమై ఎలాటి సమాచారము రాష్ట్ర ప్రభుత్వానికి యింతవరకు అందలేదు. ఈ నెలలో ఢిల్లీలోజరిగే జాతీయ అభివృద్ధిమండలి సమావేశం ముగియగానే నదీజలాల పంపిణీ తగాదావిషయం చర్చించవచ్చునని కేంద్రమంత్రి ఇబ్రహీం సూచించారు."

ఢిల్లీలో చర్చించటము సంభవనుకానట్లుంటే కేంద్రమంత్రి త్వరలో యిక్కడికి రావచ్చునని భావించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పి.డబ్ల్యు.డి మంత్రికి అల్లూరి సత్యనారాయణరాజు బహుశః ఢిల్లీలో కేంద్రమంత్రి శ్రీ ఇబ్రహీంతో ఈ నెల 16 న చర్చలు జరుపుతారని భావించారు. జాతీయ అభివృద్ధిమండలి సమావేశానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి ఈ నెల 12 వ తేదీన హైదరాబాద్ నుండి ఢిల్లీ వెళ్లుతారు.

"కొత్తగూడెంలో ఎరువుల ఫాక్టరీ స్థాపన విషయమై భావనగర్ కాంగ్రెస్ సమావేశంలో కేంద్ర పరిశ్రమల ఉపమంత్రి శ్రీ నితీష్‌చంద్రతో సంప్రతించాను. ఈ ఎరువుల ఫాక్టరీని ప్రభుత్వరంగంలో స్థాపించవలేనా? లేక ప్రయివేటురంగంలో నెలకొల్పవలేనాఅనే విషయమై తుదినిర్ణయం జరగలేదు" అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చెప్పారు.

1951 ఒప్పందంను పునఃపరిశీలించగా (తిరగ తోడేరాదు) దానే తన వైఖరిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్చుకోలేదు.

కటాంగా నగరం మనోనోలో లుముంబా దళాల ప్రవేశం

కటాంగాపై ఆధిపత్యం సాధిస్తే తిరిగి లుముంబా అధికారంలోకి రాగల సూచన

లియోపాల్డ్‌విల్లే, జనవరి 9: సదస్యుతుడయిన కాంగో ప్రధాని లుముంబాను బలపరచే దళాలు సర్వసేనాని జనరల్ లుండులా పటాలాలు ఉత్తర కటాంగా రాజధానినగరమైన మనోనో చేరినట్లు ఐక్యరాజ్యసమితి అధికారులు నేడు ప్రకటించారు.

లుండులా పటాలాలు బలూబాజాతివారి సహాయంతో కటాంగాపై ఆధిపత్యం సాధిస్తే లుముంబాకు తిరిగి రాజకీయాధిపత్యం లభించడం అనివార్యమని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కివూరాష్ట్రంనుంచివచ్చిన లుండులా దళాలకు మనోనోలో ప్రజలు ఆనందోత్సాహాలతో స్వాగతి మిచ్చినట్లు సమితి ఉన్నతాధికారి ఒకరన్నారు.

కసవుబూ వెఖరి

18 లక్షలమంది బలూబాల నాయకుడు శ్రీ జాసన్ సెండ్వే తన స్వగ్రామమైన మనోనోకు తిరిగి వస్తాడనికి అనుమతి ఇవ్వవలసిందిగా కాంగో అధ్యక్షుడు శ్రీ కసవుబూ ఐక్యరాజ్యసమితిని అర్థించినట్లు అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

కటాంగా నాయకుడు శ్రీ మోంబేపు శ్రీ సెండ్వే రాజకీయంగా పరమ విరోధి. శ్రీ మోంబే కాంగోలో కటాంగా చేరకుండా ఉండాలని వున్నందువల్ల కాంగో ఏకీకరణ ఇక సాధ్యంకాదనే నిర్ణయానికి శ్రీ కసవుబూవచ్చి సెండ్వేను సంపివేయడానికి ప్రయత్నిస్తున్నట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

కాంగో ఏకీకరణ కోరుతున్న బలూబాకాటాంగా జాతివారు కటాంగానుసర్వస్వతంత్ర రాష్ట్రంగా మారుచే చెయ్యకుండా కటాంగా ప్రజలపై ప్రాబల్యం వహించాలనుకుంటారు కూడా పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

శ్రీ మోంబే అప్పుడే కటాంగాకు స్వాతంత్ర్యం జారీచేశారు.

శ్రీ సెండ్వే రెండుమూడు రోజులలో మనోనోకు బయలుదేరే ప్రయత్నంలో వున్నారు.

లాస్‌విల్లీలో బలూబా కాటాంగా తాత్కాలిక ప్రభుత్వం నడిపేందుకు లుండులాపటాలాలు సహాయపడుతున్నవి. ఉత్తరకటాంగాలోని మూకాటాలోకు లుండులాదళాలు పదిరోజులక్రితమే చేరినవి.

మొబుటూ సమాలోచనలు

కివూపై దాడిప్రయత్నంలో విఫలుడైన కాంగో సైనికనియంత శ్రీ మొబుటూ నేడిక్కడ తన ఉన్నతాధికారులతో కాంగో తాజా పరిస్థితి గురించి చర్చించారు.

కసవుబూ నియమించిన ప్రధాని శ్రీ జోసఫ్ ఇలియో నిన్న విమానంలో బక్వాంగా వచ్చారు. దక్షిణకసై గనుల్ని వికి అధ్యక్షుడుగా ప్రకటించుకొన్న శ్రీ అల్బర్ కలోంజీని కలుసుకొని శ్రీ కసవుబు జనవరి 25 వ తేదీకి ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనవలసిందని కోరవచేశారు. ఆయన ప్రయాణం గోప్యతేమని అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చింది.

జాతీయ జల వినియోగ విధానం

మైసూరు మంత్రి సూచన

బెంగుళూరు, జనవరి 9: "న్యాయంగా తనకు రావి జలాలను మైసూరు రాష్ట్రం కోరలేదు. కృష్ణ గోదావరి నదీజలాల పంపిణీ సమస్య మైసూర్ రాష్ట్రానికి అత్యంత ముఖ్యమైనది. అంతరరాష్ట్రీయ నదీజలాల పంపిణీ వుపయోగాల విషయంలో స్పష్టంగా నిర్వచించిన విధానము నొసగే 'జాతీయ జలవినియోగ విధానము'ను రూపొందించాలి. అలాంటి స్పష్టమైన విధానము లేకుంటే, ప్రజాశికలు, కార్యక్రమాల విషయాలు తగాదాకు చోటుకలిగి పాంశికక నిపుణుల సంఘంకు కష్టంగా వుంటుంది." అని మైసూరు పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ చెన్నబసప్ప నేడు నిరసనలో పత్రికావిలేఖరులకు తెల్పారు.

త్వరలో ఉసూ చైనా సందర్శనం

రంగూన్, జనవరి 9: బర్మా ప్రధాని శ్రీ ఉసూ త్వరలో చైనాలోని 'కుమ్ నింగ్'లో తమ విశ్రాంతి కాలాన్ని గడుపుతారు అని చైనా ప్రధాని శ్రీ చౌ-ఎన్-లై పెకింగ్‌కు బయలుదేరే ముందు నేడిక్కడ ప్రకటించారు.

కజక్‌స్తాన్ ప్రధానమంత్రి బర్తరఫ్

మాస్కో, జనవరి 9: కజక్‌స్తాన్ మంత్రిమండలి అధ్యక్షుడు ఒడి. ఎ తెమెనోవ్‌ను పదవినుంచి తొలగించివట్ట ఆగస్టు అధికార ప్రావ్దా పత్రిక తెలిపింది.

మరణము

భీమవరంతాలూకా ఉండి గ్రామ వాస్తవ్యులు నడుపల్లి రామభద్రుడుగారు, వయస్సు 84 సంవత్సరములు. తే॥ 29-12-1960 తేదీ సాయంత్రము 8-30 గంటలకు భీమవరంలో స్వర్గస్థులైరి. వీరి అత్తకుభగవంతుడుశాంతిని చేకూర్చుగాక!

తప్పక దయచేయండి!
శ్రీ లక్ష్మీ భవన్
భోజన, విశ్రాంతి వసతి భవనము
రాష్ట్రపతిరోడ్, ...సికిందరాబాద్.
ఫోన్: 74202. స్థాపితం: 1938
SABA

బనారస్‌లో మహాశివరాత్రి!
42 దినముల ఉత్తర ఇండియా యాత్ర టూరిస్ట్ కోరులో 20-1-61 మద్రాస్ నుండి యాత్రప్రారంభం. రెండు పూట్ల భోజనములతో 8 వ తరగతి టిక్కెట్టు 1 టికి రు. 285. కొద్ది సీట్లే గలవు. యాత్ర చేయదలచిన వారు రు 25 అడ్వాన్సు సొమ్ము పంపి వెంటనే తమ పేరు రిజిస్టరు చేసికొనవలెను.
శ్రీ కృష్ణ ట్రావెల్స్
80, విజయనారాయణదాస్ రోడ్, మౌంట్ రోడ్, మద్రాసు-2.
తంతి: 'Speed flash'

స్మాల్ కాసెస్ కోర్టు, మద్రాసు
దావా నెంబరు 4501 of 1960
మెం॥ గోకులదాసు
జస్టిస్ దాసు & కం॥—వాదులు
శ్రీ ఎస్. రామకృష్ణయ్య— ప్రతివాది.
రూ. 451-81 న.పైసలకు రాబట్టు కొనుటకై, జాబితాలో పై దావా 24-1-61 వ తేదీ ఉ॥ 11 గంటలకు మద్రాస్ స్మాల్ కాసెస్ కోర్టు, IV జడ్జి, వారి యెదట విచారణ వాయిదా వేయబడినది. పైతేదీన ప్రతివాది హాజరుకాని పక్షాన, పరోక్షంగా తీర్పుయిచ్చబడును.
మెమర్సు: టి. ఎస్. నాగస్వామిఅయ్యరు & వి.నటరాజ్. వాదులతరపున అడ్వకేట్లు.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు
సూపరింటెండింగు ఇంజనీరు కార్యాలయము, జనరేషన్ సర్కిల్, మాచిఖండు హైడ్రో ఎలక్ట్రికల్ స్కీము; విశాఖపట్నం-1
వేలము నోటీసు
ఈ దిగువ సూచించిన వస్తువులు బహిరంగవేలములో క్రింది విధముగా అమ్మబడును.
(A) పాత పోరుయాష్టు విశాఖపట్నం. 28-1-61 ఉ॥ 9 గం॥

వివరము	మొత్తం
(1) కాళీ సిమ్మెంటు సంచులు.	15,500
(2) వివిధ రకముల స్క్రాప్ వస్తువులు (ఉక్కు, ఇనుము, ఇత్తడి, రాగి, అల్యూమినియం, కూంగసీసు)	24,647 పౌండు 1087 అడుగులు.
(3) పనిచెయ్యని పాత పైర్లు	185 నెంబర్లు.
(4) -Do- ట్యూబులు	42 "
(5) -Do- బ్యాటరీలు	48 "
(B) జాలా పుట్టు పోర్టు 30-1-61 ఉ॥ 10 గం॥లకు	
(1) కాళీ డ్రమ్ములు 40/45 గాలాలు పరిమాణముగలది	200 నెం॥
(C) మాచిఖండు సెంట్రల్ పోర్టు 31-1-61 ఉ॥ 10 గం॥లకు	
(1) కాళీ డ్రమ్ములు 40/45 గాలాలు పరిమాణముగలది	100 నెం॥

వేలము పూర్తి వివరములకొరకు తమ చిరునామాతో పోస్టల్ కవరును జతపరచి పై చిరునామాకు వ్రాసి పొందవచ్చును.
(సం) ఎ. జి. శాంతయ్య.
సూపరింటెండింగు ఇంజనీరు.
తంతి:—"జనరేషన్"

క్రీడారంగం

అధ్యక్షుని జట్టుతో పాకిస్తాన్ పోటీ డ్రా

బేగ్ బాటింగ్ విన్యాణం: మెహ్రా సెంచరీ

2 వికెట్లకు 270 పరుగులు

బెంగుళూర్, జనవరి 9: పాకిస్తాన్‌తో జరుగుతున్న పోటీలో నేడు ఆఖరురోజున భోజన విరామ సమయానికి భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు అధ్యక్షుని జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లకు 270 పరుగులు చేశారు. (విజయమెహ్రా (బాటు చేస్తున్నారు.) 119, సర్ దేశాయ్ (బాటు చేస్తున్నారు) 61.

ఈ పోటీ గూడా ఖాయంగా 'డ్రా'యే అవుతుంది.

పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్‌ను 360 కి ముగింపజేసిన తరువాతి నిన్న ఆట ఆఖరయ్యే సరికి భారత క్రికెట్ అధ్యక్షునిజట్టు రెండు వికెట్ల నష్టానికి 145 పరుగులు సాధించింది.

అబ్బాస్ అలీబేగ్ తమ అమోఘమైన ఆఫ్‌సైడ్ పోకులతో 52 పరుగులు చేయటం, ప్రత్యేకించదగిన ఆదివారపు జనాన్ని యాపత్తూ అనంద పరవశులను చేసింది. ఆ ఇన్నింగ్సు, కేవలం బేగ్ వ్యక్తిగత ప్రజ్ఞా ప్రాభవంతో లభించినవి కావటం అట్లాఉంచి, అసలు ఆటకే ఒక అసామాన్యతను ఆపాదింప చేసింది. నిజంగా ఏ క్రికెటరీ అయినా ఏ సమయంలో అయినప్పటికీ అడ్డ సభ్యులిచ్చే స్ట్రోకులవి. బేగ్ కట్ చేసిచాడ్రైవ్ చేసి నాప్రతిభారీబంతి మెడుపులా గాఫీల్డ్ స్క్వేర్‌ను దూసుకు పోయింది. బహుశా ఈ సీజన్‌లో పాకిస్తాన్‌తో మళ్లీ ఆడే అవకాశం రాదనే ఉద్దేశ్యంతో తన పత్తాను ఒకసారి రుచి చూపించాలని ఆయన అంతే హుందాగా ఆడినట్లు కనిపిస్తుంది. ఎందు చేతనంటే ఆయన ఈ సెలాఖరున మళ్లీ ఆస్ట్రేలియాకు పోవలసి ఉంది.

1955 లో న్యూజిలాండ్‌తో పోటీలో లోలిబాట్స్‌మన్‌గా ఆడిఉన్న విజయ మెహ్రా గూడా మంచి పరిణతి చెందిన ఆటగాడుగా నిరూపించుకున్నారు.

స్కోరు: పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్స్ 360. భారత క్రికెట్ బోర్డు అధ్యక్షుని జట్టు మొదటి ఇన్నింగ్స్: విజయమెహ్రా (బాటు చేస్తున్నారు) 119; బి. కె. కుందేరాన్ 24, అబ్బాస్ అలీబేగ్ 52, సర్ దేశాయ్ (బాటు చేస్తున్నారు) 61, ఎస్ ఫర్హాన్ 14 మొత్తం భోజన విరామసమయానికి 2 వికెట్లకు 270.

వికెట్లు నష్టమైన దశలు: 1-46; 2-144.

బౌలింగ్ వివరాలు: మహమ్మద్ మునాఫ్ 14-6-47-0; జాలిస్ మూర్తి యాన్ 5-0-35-0; ఫజల్ ఉద్దీన్ 28-9-57-1; అంతేకి ఆలమ్ 22-6-76-1. హనీఫ్ అహసన్ 18-7-41-0.

ఆంధ్రా తంతితపాలా వార్షిక క్రీడలు

హైదరాబాద్, జనవరి 9: ఆంధ్ర సర్కిల్ తంతితపాలా ప్రధాన వార్షిక క్రీడోత్సవాలు నిన్నటితో ఆఖరైనాయి.

తుదిరోజు ఉత్సవానికి గవర్నర్ శ్రీ భీమసేన్‌సచార్ అధ్యక్షత వహించారు ఆ యా పోటీలలో గెలుపొందినవారికి గవర్నర్ పతీమణి శ్రీమతి లలితాసచార్ బహుమతులు పంచిపెట్టారు.

సర్కిల్‌లోని దాదాపు 150 మంది అధికారులు ఈ పోటీలలో పాల్గొన్నారు.

కె. సుబ్రహ్మణ్యం (చిత్తూర్) 100 మీటర్ల పరుగు పందాన్ని 11-8 సెకండ్లలో ముగించి తంతితపాలా క్రీడా చరిత్రలో నూతనరికార్డు నెలకొల్పారు.

యస్. పి. రాజేశ్వరరావు (సికింద్రాబాద్) 400 మీటర్ల హర్డిల్స్ పందాని 1-24 నిముషాలలో గెలుపొందారు. వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను గూడా వీరే సాధించారు.

సికింద్రాబాద్ టెలిగ్రాఫ్ డివిజన్‌ను అత్యధిక టీమ్ ఛాంపియన్‌షిప్ దక్కింది.

కృష్ణన్ విజయం

వరుసగా 3 వ సారి బిరుదు

అలహాబాద్, జనవరి 8: సెంట్రల్ ఇండియా లాన్ టెన్నిస్ పోటీలలో, భారత జాతీయ ఛాంపియన్ రామనాథ్ కృష్ణన్, బ్రెజిలియన్ ఛాంపియన్ సి. ఫర్నాండెజ్‌ను 6-3, 6-3, 6-1 సెట్లలో అవలీలగా ఓడించి వరుసగా మూడవసారి సింగిల్స్ ఛాంపియన్‌షిప్ బిరుదును సాధించారు.

ఆటలో ప్రతిభమయంలోను కృష్ణన్ ప్రత్యర్థిపై ఎన్నో రెట్లు మెరుగని పించారు.

తూర్పు బెంగాల్ తూర్పు రైల్వేల గెలుపు డ్యురాండ్ ఫుట్ బాల్

న్యూఢిల్లీ, జనవరి 8: ఇక్కడ జరుగుతున్న డ్యురాండ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో తూర్పు బెంగాల్ తూర్పు రైల్వేజట్లు తొలిపరుగు పోటీలలోనుగా యాయంగా విజయం సాధించాయి.

తూర్పుబెంగాల్, 8-0 గోలులతో భోపాల్ జంఖానాను, తూర్పురైల్వే 2-0 గోలులతో ఒక ఉత్తరప్రదేశ్ జట్టును ఓడించారు.

బొంబాయికి అంతర్విశ్వ విద్యాలయ ఛాంపియన్‌షిప్

కొండీ, జనవరి 8: ఇక్కడ జరిగిన విశ్వవిద్యాలయ కాలింగ్‌వుడ్ జరిగిన అంతర్విశ్వవిద్యాలయ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బొంబాయి పన్నెండు మంది 12 పోటీలలోను 7 పోటీలలోగెలుపొంది ఛాంపియన్‌షిప్ నిలబెట్టుకున్నారు. వీరి ఛాంపియన్‌షిప్ గెల్చుకోవటం ఇది వరుసగా అయిదవసారి.

గూళ్ళూరుపేట మాజీ పంచాయతీ అధ్యక్షుని మృతి

నూళ్ళూరుపేట, జనవరి 9: శ్రీ చెంగాలమ్మ దేవాలయ ధర్మకర్త, శ్రీ అరవభూమి రామచంద్రారెడ్డి అయిదవ తేదీ ఉదయాన మృతిచెందారు. వీరు 15 సంవత్సరాలు నూళ్ళూరుపేట పంచాయతీ అధ్యక్షులుగా వున్నారు. నాట్యకళాభిమానులు. స్వయముగా నాటకములు వేసేవారు.

గాడేపల్లి రామమూర్తి మృతి

కాళహస్తి, జనవరి 9—లేబర్ ట్రాన్స్‌పోర్టు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ గాడేపల్లి రామమూర్తి హృద్రోగంతో హఠాత్తుగా మరణించారు. వీరికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

త్యాగరాజ సంగీత కళాశాల

రాజమండ్రి ఉత్సవసభలో ప్రముఖుల సూచన

రాజమండ్రి, జనవరి 9: శ్రీ లక్ష్మీ గణపతి త్యాగరాజోత్సవ సంఘ ఆధ్వర్యాన కాకి వారి భవనంలో డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు అధ్యక్షతను త్యాగరాజోత్సవములు ప్రారంభింపబడినవి. స్వామి నిర్వికల్పానంద త్యాగరాజుని భక్తి, సంగీతంలో వీణవాద్యమేటి దనముమూరి గురించి ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ భమిడిపల్లి భీమయ్య ప్రార్థన చేశారు. సర్వశ్రీ రంప శంకరశాస్త్రి, పాలకోడేటి వెంకటరత్నం, కె. వి. రత్నం, కొంపెల్ల సోమయాజులు త్యాగరాజ భాషకూ, సంగీతానికీ, ముక్తిమార్గానికి చూపిన త్రోవను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు. వారి పేర యిచట నొక సంగీత కళాశాల యేర్పరచాలనే అభిప్రాయం వెల్లడించారు.

కాకినాడలో సంగీతోత్సవాలు

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జనవరి 9—ఈనెల రెండవ తేదీనుంచి త్యాగ బ్రహ్మోత్సవాలు ఇక్కడ జరిగాయి. డాక్టర్ కమ్మూరి వెంకటపతి ఈ సభలకు అధ్యక్షత వహిస్తూ, సంగీతానికి ప్రాణప్రదంగా రూపొందిన త్యాగరాయ కీర్తనలను ప్రతివారు అభ్యసించాలని కోరారు. త్యాగబ్రహ్మ భజన మందిర నిర్వాహకులు శ్రీ గొర్తి లక్ష్మీనారాయణ సదస్సులకు స్వాగతం చెప్పారు. శ్రీ మల్లాది సత్యలింగ నాయకర్ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు పురాణం రామమూర్తి, బి. వి. ఎస్. పాత్రుడు త్యాగబ్రహ్మ ఆధ్యాత్మిక మహత్తును గురించి ప్రసంగించారు. త్యాగబ్రహ్మ పేరున సంగీత విద్య విద్యాలయాన్ని ఆంధ్రులు స్థాపించాలని శ్రీ పాత్రుడు సూచించారు. శ్రీ గొర్తి లక్ష్మీ నారాయణ వందన సమర్పణ చేశారు.

స్థానిక, ఆధ్యాత్మిక ప్రచార సంఘం ఆధ్వర్యాన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీ పురాణందండ రామమూర్తిశాస్త్రి వరుసగా 15 రోజులు దశావతారాలపై మహోపన్యాసాలు ఇచ్చారు. చివరి రోజున శ్రీ శాస్త్రిగారికి సన్మానం జరిగింది.

ఆంధ్ర కళాపరిషత్తు ఆధ్వర్యాన డాక్టరు సుమిత్రరావుకు జరిగిన సన్మాన సభకు జిల్లా కలెక్టరు శ్రీ బి. వేంకటరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ రాయవాళ్ళి పెద్దలకు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు అప్పల చార్యులు, బి. వి. యస్. పాత్రుడు, ఉప్పాడ రాజారావు ప్రసంగించారు. డాక్టరు సుమిత్రరావు నేటి సాంఘిక జీవితంలో మహాభారత గాథ ప్రభావాన్ని వివరించారు. ఏకపాత్రాభినయం, దశావతారాల ప్రదర్శనం చేశారు. శ్రీ రాళ్ల సీతారామయ్యనాయుడు వందన సమర్పణ చేశారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7. ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

బుధవారం, జనవరి 11

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6—30 సుప్రభాతం, 6—40 భక్తిరంజని: 7—15 ఎస్. బాలాంబ, 7—45 సంగీతశిక్షణ, 8—15 హిం. వా. 8—30 హిందూస్తానీ సంగీత శిక్షణ.

మ. 12—30 కా. కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 మహిళా సమాజం, 1—30 జనీద్ లతీఫ్: సితార్, 2—00 జీవితుబేగమ్: మజల్, 2—10 ఉ. వా. 2—20 ఉ. పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణసూచన, 3—45 ఉ. పాఠశాలలకు.

సా. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కదంబ కార్యక్రమము (ఉర్దూ) 7—15 మరాఠీ సాహిత్యకార్యక్రమం: హిందీ ప్రసంగం, 7—30 వార్తా వాహిని, 7—40 విరామ సంగీతం, 7—45 శ్రీదారంగం (ఉర్దూ) సమీక్ష 8—00 తిరుగబడిన పురుగు: నాటిక, 8—40 విరామ సంగీతం, 8—45 జీవితు బేగమ్: తుమ్రీ, దాద్రా, 9—15 ఉ. వా. 9—30 ఢిల్లీనుండి రిలే, 10—00 జీవితుబేగమ్: తుమ్రీ దాద్రా, 10—15 జనీద్ లతీఫ్: సితార్, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(49.02 మీటర్లు)

ఉ. 6—30 ఎ వేళ,

మ. 12—30 ఎ వేళ, 1—30 అయ్యవిద్యానం, 1—50 ఎ వేళ 2—10 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 2—20 ఎస్. బాలాంబ 2—50 వాతావరణసూచన, 3—45 ఎ వేళ,

సా. 6—00 ఎ వేళ, 6—15 గ్రా. కార్యక్రమము, 7—15 గ్రా. కార్యక్రమము, 7—30 ఎ వేళ, 7—45 వీణ: నిలయవిద్వాంసుడు, 8—00 ఎ వేళ, 9—15 సంగీత నాటక గీతాలు, 9—30 ఎ వేళ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ. 6—30 సుప్రభాతం, 6—30 తిరుప్పావై: ఎస్. బాలమురళీకృష్ణ, 6—45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 7—15 ఎ వేళ, 7—45 సంగీత శిక్షణ, 8—15 హిం. వా.

మ. 12—30 కా. కార్యక్రమం, 1—00 మహిళా సమాజం (హైదరాబాద్‌నుండి రిలే), 1—30 జనీద్ లతీఫ్: సితార్, 2—00 జీవితుబేగమ్: మజల్, 2—10 ఉ. వా. 2—20 ఉ. పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణసూచన, 3—45 ఉ. పాఠశాలలకు.

సా. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కదంబ కార్యక్రమము (ఉర్దూ) 7—15 మరాఠీ సాహిత్యకార్యక్రమం: హిందీ ప్రసంగం, 7—30 వార్తా వాహిని, 7—40 విరామ సంగీతం, 7—45 శ్రీదారంగం (ఉర్దూ) సమీక్ష 8—00 తిరుగబడిన పురుగు: నాటిక, 8—40 విరామ సంగీతం, 8—45 జీవితు బేగమ్: తుమ్రీ, దాద్రా, 9—15 ఉ. వా. 9—30 ఢిల్లీనుండి రిలే, 10—00 జీవితుబేగమ్: తుమ్రీ దాద్రా, 10—15 జనీద్ లతీఫ్: సితార్, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

(49.02 మీటర్లు)

ఉ. 6—30 ఎ వేళ,

మ. 12—30 ఎ వేళ, 1—30 అయ్యవిద్యానం, 1—50 ఎ వేళ 2—10 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 2—20 ఎస్. బాలాంబ 2—50 వాతావరణసూచన, 3—45 ఎ వేళ,

సా. 6—00 ఎ వేళ, 6—15 గ్రా. కార్యక్రమము, 7—15 గ్రా. కార్యక్రమము, 7—30 ఎ వేళ, 7—45 వీణ: నిలయవిద్వాంసుడు, 8—00 ఎ వేళ, 9—15 సంగీత నాటక గీతాలు, 9—30 ఎ వేళ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(857.1 మీటర్లు)

ఉ. 6—30 సుప్రభాతం, 6—30 తిరుప్పావై: ఎస్. బాలమురళీకృష్ణ, 6—45 భక్తిరంజని (హైదరాబాద్‌నుండి రిలే), 7—15 ఎ వేళ, 7—45 సంగీత శిక్షణ, 8—15 హిం. వా.

మ. 12—30 కా. కార్యక్రమం, 1—00 మహిళా సమాజం (హైదరాబాద్‌నుండి రిలే), 1—30 జనీద్ లతీఫ్: సితార్, 2—00 జీవితుబేగమ్: మజల్, 2—10 ఉ. వా. 2—20 ఉ. పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణసూచన, 3—45 ఉ. పాఠశాలలకు.

సా. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కదంబ కార్యక్రమము (ఉర్దూ) 7—15 మరాఠీ సాహిత్యకార్యక్రమం: హిందీ ప్రసంగం, 7—30 వార్తా వాహిని, 7—40 విరామ సంగీతం, 7—45 శ్రీదారంగం (ఉర్దూ) సమీక్ష 8—00 తిరుగబడిన పురుగు: నాటిక, 8—40 విరామ సంగీతం, 8—45 జీవితు బేగమ్: తుమ్రీ, దాద్రా, 9—15 ఉ. వా. 9—30 ఢిల్లీనుండి రిలే, 10—00 జీవితుబేగమ్: తుమ్రీ దాద్రా, 10—15 జనీద్ లతీఫ్: సితార్, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6—30 సుప్రభాతం, 6—40 భక్తిరంజని: 7—15 ఎస్. బాలాంబ, 7—45 సంగీతశిక్షణ, 8—15 హిం. వా. 8—30 హిందూస్తానీ సంగీత శిక్షణ.

మ. 12—30 కా. కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1—00 మహిళా సమాజం, 1—30 జనీద్ లతీఫ్: సితార్, 2—00 జీవితుబేగమ్: మజల్, 2—10 ఉ. వా. 2—20 ఉ. పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణసూచన, 3—45 ఉ. పాఠశాలలకు.

సా. 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 కదంబ కార్యక్రమము (ఉర్దూ) 7—15 మరాఠీ సాహిత్యకార్యక్రమం: హిందీ ప్రసంగం, 7—30 వార్తా వాహిని, 7—40 విరామ సంగీతం, 7—45 శ్రీదారంగం (ఉర్దూ) సమీక్ష 8—00 తిరుగబడిన పురుగు: నాటిక, 8—40 విరామ సంగీతం, 8—45 జీవితు బేగమ్: తుమ్రీ, దాద్రా, 9—15 ఉ. వా. 9—30 ఢిల్లీనుండి రిలే, 10—00 జీవితుబేగమ్: తుమ్రీ దాద్రా, 10—15 జనీద్ లతీఫ్: సితార్, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ. 6—55 మంగళగానం, 7—00 తుదిప్పాదలీగల్, 7—10 కార్యక్రమ వివరణ (తమిళము), 7—15 త. వా. 7—30 ఆర్. కె. శ్రీకంఠన్, 8—00 మధురగీతం,

మ. 12—30 మా. పాటశాలలకు (తమిళం), 1—00 పెణ్ణులగం (తిరుచ్చినుండి రిలే), 1—30 గానమంజరి, 1—40 హిం. వా. 1—50 గీతమంజరి, 2—00 త. వా. 2—40 వాతావరణసూచన.

సా. 5-03 టి.ఎస్.రామస్వామిశాస్త్రి వీణ 6—05 ప్రాంతీయ కొయిదిగలీ 6—15 తిరుచ్చినుండి రిలే 7—15 తమిళమువార్తలు 7—30 రాజ్యము నృత్యం, తమిళ ప్రవచనం, 7—45 తిరుచ్చివలి, 8—00 మధురీ రాజగోపాలన్, 8—30 సేలం జి. దేశికన్, 9—00 ఎస్. శ్యామల, 9—30 అపూర్వకీర్తనై 9—45 సంగీతామృతం, 10—30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.8 మీటర్లు)

ఉ. 6—55 ఎ వేళ, 7—15 వాద్యగోష్ఠి, 7—30 ఎ వేళ,

మ. 12—00 కా. కార్యక్రమం (తమిళం), 12—30 ఎ వేళ, 1—00 కదంబం, 1—40 గీతమంజరి, 2—00 మధుర గీతం, 2—10 ఎ వేళ.

సా. 5—30 పాశ్చాత్య సంగీతం, 5—50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లం), 6—05 ఎ వేళ, 6—15 కార్యక్రమ వివరణ(తమిళము), 6—20 కదంబం, 7—15 బృందగానం, 7—30 రాగవిళక్కలం, 7—45 నారంగస్థల అనుభవమ్ సంగం, 8—00 (హైదరాబాద్‌నుండి రిలే), 8—30 ఎ వేళ, 9—15 మద్రాసు వాద్య సంగీతం, 9—25 యింగాలని పుండి రిలే, 10—00 పాశుంజాగు" చేం—30 ప్రసార సమాప్తి.

మోరెటోరియం

మద్యపాన నిషేధాన్ని రద్దు చేయాలి

మైసూర్ గీతకార్మికుల సభలో శ్రీ లచ్చన్న విజ్ఞప్తి

మైసూర్, జనవరి 7: భారత ప్రభుత్వం, మద్యపాన నిషేధాన్ని రద్దు చేస్తుందనే ఆశిస్తున్నానని గీతపనివారి మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ గాతులచ్చన్న ఇక్కడ వ్యక్తం చేశారు.

ఎలాంటి సాంఘిక సంస్కరణను గానీ నిర్బంధంతో అమలు జరుపటం అసాధ్యమని ఆయన తెలిపారు.

మద్యపాన నిషేధం వల్ల వృత్తి పోగొట్టుకున్న గీతపని వారికి వేరే జీవనోపాధి చూపించవలసినదిగా ఈ మహాసభ కోరింది. దాదాపు 10 వేల మంది గీతి కార్మికులు ఈ సమావేశానికి హాజరైనారు.

అఖిల భారత సర్వోదయ సభలు

చేబ్రోలులో సన్నాహాలు

(స్వకీయ విలేకరి)

ఏలూరు, జనవరి 9: పశ్చిమ గోదావరి జిల్లాలోని టంగుటూరు సమీపంలో వున్న ఆదివీ గ్రామమైన గోపరాజు పట్టణం ప్రస్తుత ఆదివిగా ఉంది. కాని వెనుక కాకతీయుల రాజుల కాలంలో అది మహా నగరంగా ఉండేదని ప్రతీతి. ఈ స్థలంలోనే ఈ సంవత్సరం జరుగనున్న అఖిలభారత సర్వోదయ మహాసభలు జరుపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఈ సందర్భంలోనే మహాసభల ఆహ్వాన సంఘంవారు ఉపసంఘాలసమావేశ కర్తల సమావేశం నారాయణపుర గ్రామంలో జరిగింది. ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ ప్రభాకర్‌జీ అధ్యక్షత వహించారు. సర్వశ్రీ ఎర్రేని సుబ్రహ్మణ్యం, చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు, ఉమ్మాత్తాల శేషరావు, పి. వి. రావి, మొదలైనవారు హాజరయ్యారు.

సమావేశంలో సర్వోదయ మహాసభలు జరుగనున్న ప్రాంతానికి సర్వోదయపురి అని పేరు పెట్టాలని తీర్మానించారు.

సమ్మేళన స్థలానికి చేరువగా, చేబ్రోలు, టంగుటూరు రైల్వే స్టేషనుల మధ్య తాత్కాలిక స్టేషను, రైల్వే రైళ్లు దాటుటకు గేటు వగైరా ఏర్పాట్లు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

మహాసభలకు అవసరమైన / సొమ్మును విరాళాల రూపంలో సేకరించడానికి జిల్లాలో ప్రత్యేక సమితులు ఏర్పాటు చేశారు. సమ్మేళన సంచిక ఒకదానిని ప్రకటించుటకుగాను ఈ క్రిందివారు సంపాదకవర్గంగా వుండాలని తీర్మానించారు. శ్రీయుతులు కె. వి. ఎస్. అప్పారావు, శ్రీ లవణం, మోటూరి సత్యనారాయణ.

అఖిలభారత ఖాదీ కమిషన్, నవ ఖాదీ నిర్మాణ సమితుల ఆధ్వర్యాన్ని బ్రహ్మాండమైన ఖాదీ, కుటీర పరిశ్రమల ప్రదర్శన మొకటి మహాసభల సందర్భంలో ఏర్పాటు చేయుంచుటకు నిర్ణయించారు.

సభల ఏర్పాటుకు ధాన్యం రూపంలో నిధివసూలు

తాడేపల్లిగూడెం, జనవరి 9—ఇప్పటికి 12 మైళ్ల దూరంలో వున్న చేబ్రోలులో ఏప్రియల్ 16 వ తేదీ నుంచి 18 వరకు అఖిలభారత సర్వోదయ 13 వ సమ్మేళన జరుగుతుంది. దీనికి సుమారు అయిదు లక్షల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా. సుమారు వంద ఎకరాల ఆడివిని దీని నిమిత్తం కొట్టివేస్తారు.

ఈ జిల్లాలో ఎకరాకు ఒక బస్తా ధాన్యం చొప్పున ఈ సభకు సేకరించడానికి, యుటీవల గణవరం వంచాయితీ సమితిలోని వంచాయితీ అధ్యక్షులు సమావేశమై తీర్మానించినట్లు తెలుస్తున్నది. లాంఛం రూపంలో ఒక లక్ష రూపాయలు కూడా నిధి వసూలు చేస్తారు. మిగతాది 19 జిల్లాల నుంచి నిధిగా సేకరిస్తారు. ధాన్యం రూపంలో సుమారు 2500 లేక 3000 బస్తాలు సేకరించాలని నిర్ణయించారు. ఈ విషయంలో పెంటపాడు యిరిగేషన్ వర్గ కాననసంఘాలు శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తి రాజు నాయకత్వం వహించారు.

సమ్మేళనకు ప్రత్యేక సర్వోదయ నగరం నిర్మిస్తారు. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ, జయప్రకాశ్ నారాయణ ప్రభృతులు, భారతదేశం నలుమూలల నుంచి ప్రతినిధులు హాజరవుతారు. ఆహ్వాన సంఘ సమావేశం ఈ నెల 16, 17 తేదీలలో జరుగుతుంది.

తాడేపల్లిగూడెంలోని ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ కార్యాలయం తాత్కాలికంగా చేబ్రోలుకు మార్చబడింది. అంబరు చరఖా ప్రాముఖ్యతను—ఖాదీ విక్రయాలను పరిసర ప్రాంతాలలో అంబరు చరఖా శిక్షణాలయాలను నెలకొల్పుట మొదలైన కార్యక్రమాలను ప్రచారం చేసే నిమిత్తం ఇలా చేశారు. సుమారు 4000 అంబరు చరఖాలతో మూలు ఒడుకుటు ప్రదర్శనం ఏర్పాటు చేస్తారట. ఈ కార్యక్రమం ద్విగుణీకృతం చేయాలని ఖాదీ వాలంటీర్లు తీవ్రంగా కృషి చేస్తున్నారు. (స్వ. వి.)

మద్రాసు మోటారు శకటముల సంఘం చట్టం క్రింద వస్తు వసూళ్లు తెలంగాణా ప్రాంతానికి వర్తించవని గవర్నర్ ఉత్తరువు జారీ జేశారు. కాని ఆంధ్ర ప్రాంతంలో శకట యజమానులు, బాడుగదారులు ఒప్పందం క్రింద తిరిగే టూరిస్టు బస్సులకు ఈ చట్టం వర్తిస్తుందని ఈ సందర్భంలో తెలియజేశారు.

హైదరాబాద్

హైదరాబాదు, జనవరి 9: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉప్పూనూతి సంస్థ, హైదరాబాదు.

1 సన్నబియ్యం	63/73
2 దొడ్డుబియ్యం	49/49.50
3 ఆకుకుళ్ళ బియ్యం	48/51.50
4 సంబరు 19 బియ్యం	52/55.50
5 గొట్టిబియ్యం	
6 నెం. 24 బియ్యం	66/67
7 ఎస్. కె. టి. బియ్యం	62.50/65
8 కుసుమబియ్యం	59/59.50
9 కె 12 బియ్యం	60/61
10 ఢిల్లీ భోగాలుబియ్యం	59/60
11 తెల్లజొన్నలు	41/46
12 దాష్టిజొన్నలు	83/86
13 పచ్చిజొన్నలు	80/85
14 పసుపు	100/107
15 కందులు	39/42.75
16 ఎర్రకందులు	84.50/85
17 పెసలు	49/51
18 మినుములు	46/49.50
19 లంకలు	
20 శెనగలు	48/52
21 ఉలవలు	80/80.50
22 శెట్లము	38/42
23 మిర్చి	110/160
24 చింతపండు	48/86
25 ఉల్లిగడ్డ	17/26
26 గోధుమలు	60/65
27 ఎర్రగోధుమలు	46/48
28 మక్కగోధుమలు	68/70
29 పసుపులు	61/66
30 నువ్వులు	125/188
31 ఇలాంటిపలుకు చిన్నవి	78/77
32 ఇలాంటిపప్పు పెద్దవి	102/105
33 ఆముదాలు	66/68
34 పత్తిగింజలు	36/37.50
35 నూనె	19.12
36 పెద్ద కందిపప్పు	57/61
37 చిన్న కందిపప్పు	49/52
38 మినపప్పు	65/66
39 పెసరపప్పు	63/65
40 శెనగపప్పు	56
41 నీళ్లశెనగపప్పు	51/52
42 లంకపప్పు	42/48
43 ధన

హైదరాబాదులో జరుగుతున్న అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలో సమాచార విభాగానికి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ప్రారంభం చేశారు.

చక్కెర మిగిలిపోయే ప్రమాదం

మిల్లుల సమాఖ్య అధ్యక్షుని సూచన: 3 వ ప్రణాళికలో ఆంధ్రలో 2 సహకార ఫ్యాక్టరీలు

హైదరాబాద్, జనవరి 9: మన పంచదార పరిశ్రమ ఒక ప్రతిస్తంభనను ఎదుర్కొంటూ మహావేదనలో ఉన్నదని భారత చక్కెర మిల్లుల సంఘం అధ్యక్షుడు శ్రీ డి. డి. పూరీ వెల్లడించారు. ఈ ప్రతిస్తంభన మిగులువల్ల తటస్థించినదిగా ఆయన పేర్కొన్నారు.

ఈ పరిశ్రమ వరుసగా ఒక ప్రతిష్టంభన తరువాత ఇంకో ప్రతిష్టంభనను ఎదుర్కొంటూ వస్తున్నదనీ, ఆ క్రితం సంవత్సరం ఆఖరున నిలవ తేలిన రెండు లక్షల టన్నులకంటే ఇంకా తక్కువ నిలవలతో క్రిందటి సంవత్సరం పంచదారకు లోటు ఏర్పడగా, ఈ సంవత్సరం ఆరంభంలో అయిదు లక్షల టన్నులపై చిలుకు నిలవ ఉన్నదనీ, పైగా ఈ సంవత్సరం 27 లక్షల టన్నులు ఉత్పత్తి కాగల అవకాశం గూడా కనిపిస్తున్నదనీ శ్రీ పూరీ తెలిపారు.

దీనిమూలంగా వచ్చే సంవత్సరారంభంలో 10 లక్షల టన్నుల చక్కెర నిలవ తేలుతుందని, చక్కెర పరిశ్రమ తాలూకు అభివృద్ధి మండలి సభ్యుల గౌరవార్థం ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమ మండలుల సమాఖ్య ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ పూరీ వివరం చేశారు. జనవరి 10 న జరుగనున్న ఈ మండలి సమావేశానికి హాజరయ్యే నిమిత్తం షక్కర్‌నగర్‌పోతూ, అభివృద్ధి మండలి సభ్యులు నిన్న హైదరాబాదుకు చేరుకున్నారు.

తమ ప్రసంగంలో శ్రీ పూరీ ఇంకా ఈవిధంగా తెలియజేశారు. "దేశంలో పంచదార వాడకం హెచ్చేవరకు ఈ విధంగా లోట్లు మిగుళ్లలో సంభవించే తీవ్ర వైపరీత్యాలవల్ల పరిశ్రమ దెబ్బతింటుంది. ఎగుమతి అవుతున్న పంచదార ధర ఫ్యాక్టరీవద్ద మణుగు రు. 9—10 మధ్య ఉంటున్నందువల్ల ప్రస్తుతం పంచదార ఎగుమతులమీద దేశం నష్టపడటమే జరుగుతున్నది.

అనుబంధ పరిశ్రమలకు రాయితీరేటుకు సప్లయి

ఫల పరిశ్రమ, చాకలెట్లు మొదలైన కంఫెక్షనరీ పరిశ్రమలాంటి అనుబంధ పరిశ్రమలకు చక్కెరను రాయితీరేట్లకు సప్లయి చేయటానికి ఇప్పుడు అవకాశం ఏర్పడ్డది. చక్కెర ప్రధాన ముడి పదార్థమైనా అలాంటి పరిశ్రమలకు సప్లయిచేసే పంచదారమీద కాకుండా వినిమయం అవుతున్న సరుకు మీదనే ఎక్సైజు సుంకం విధించాలని ఈ పరిశ్రమ ఉద్దేశిస్తున్నది.

ఏప్రిల్‌నెల ఈ పరిశ్రమకు మహా గడ్డు సమయం. సరుకు మిగిలిపోతుంది కాబట్టి గిడ్డంగులు, వరవతి సదుపాయాల్లాంటి సమస్యలను ఎన్నిటినో అప్పుడు పరిష్కరించవలసి ఉంటుంది. అమెరికాకు కేటాయించిన మొత్తాన్ని ఎగుమతికి ఇచ్చినప్పటికీ సంవత్సరాంతంవరకు ఈ నిలవలు బయటికి కదిలే అవకాశం ఉండదు. పంచదార నిలవలమీద ఇచ్చే బుణాల (అడ్వాన్సుల) మార్జిన్‌ను తగ్గించవలసినది రిజర్వు బ్యాంకును కోరాలని అనుకుంటున్నాము."

దేశంలో చక్కెర పరిశ్రమను ఇంకా అభివృద్ధి పరచేందుకు ఎంతో అవకాశం ఉన్నదనీ, ఎకరంలో పండే చెరుకు పంటను బాగా హెచ్చించవలసి ఉన్నదని శ్రీ పూరీ నొక్కి చెప్పారు. రైతుకు చెల్లించే ధర తగ్గదన్న హామీ గూడా ఇవ్వవలసి ఉన్నదన్నారు.

పంచదార కంట్రోలు రద్దు పరిణామాలు

న్యూఢిల్లీ, జనవరి 9: ఆంధ్రప్రదేశ్‌లోని షక్కర్‌నగర్‌వద్ద రేపు మంగళవారం నాడు ప్రారంభం అవుతున్న చక్కెర పరిశ్రమ తాలూకు అభివృద్ధి మండలి సమావేశం, పంచదారపై కంట్రోలు తలగించటం వల్ల ఏర్పడగల పరిణామాలను పరిశీలిస్తుందని తెలుస్తున్నది.

మూడవ ప్రణాళికా కాలంలో కొత్తగా ఏర్పడనున్న పంచదార ఫ్యాక్టరీలకు లైసెన్సులు మంజూరు చేయటంలో ఎంతవరకు పురోభివృద్ధి జరిగిందీ కూడా ఈ సమావేశం పరిశీలించవలసి ఉంది.

కంట్రోలు తొలగిస్తే ధర తగ్గుతుంది

పంచదారపై కంట్రోళ్లు తొలగించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ, ఈ మండలి తాలూకు సభ్యుడొకరు ముసాయిదా తీర్మానాన్ని సమర్పించారు. రెండు లక్షల టన్నుల ఎగుమతి కోటాను ప్రత్యేకించిన తరువాత గూడా దేశంలో చక్కెర పరిస్థితి ఏ విధంగాను దెబ్బతినదని ఆయనే తమ తీర్మానంలో వాదించారు. పప్పులు, గిరాకీలను స్వేచ్ఛగావదలివేస్తే వాడకందారులకుకంట్రోలు ధరకంటె తక్కువ ధరకు పంచదార లభిస్తుందని ఆయన సూచించారు.

ఆంధ్రలో కొత్తగా సహకార ఫ్యాక్టరీలు

మూడవ ప్రణాళికా కాలంలో కొత్తగా 20 పంచదార ఫ్యాక్టరీల స్థాపనకు ఆమోదించినట్లు, భారత ప్రభుత్వం ఈ మండలికి వ్రాసిన లేఖలో వెల్లడించింది. ఇందులో 14 సహకార ఫ్యాక్టరీలు. ఈ 14 లో ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో రెండేసి, మహారాష్ట్రలో 6, మద్రాసులో 3, పంజాబీలో 1 నెలకొల్పబడతాయి.

సేద్యపు ప్రమాణాల అభివృద్ధి ముఖ్యం

ప్రస్తుత సేద్యపు ప్రమాణాలను అభివృద్ధి పరిస్తేతప్ప పంచదార పరిశ్రమ ముఖ్యంగా ఉత్తరదేశంలో తుడిచిపెట్టుకోనపోగల ప్రమాదం ఉన్నదని, చెరకు సెస్సు విధింపు వినియోగాలను గురించిన తమ నివేదికలో సమిష్టి పరిశీలక సంఘం హెచ్చరించింది.

బాపట్ల తాలూకాకు మాగాణి వసతులు

స్వతంత్రపార్టీ సభలో విజ్ఞప్తి

బాపట్ల, జనవరి 7: కృష్ణా బ్యారేజి పథకం క్రింద హైలెవల్ పంపిణీకాలువ ద్వారా బాపట్ల తాలూకాలో మెట్ట, ఇసుక భూములను మాగాణిగా మార్చుటకు వీలున్నంగున, ఈ స్కీములు పెట్టుకొనడానికి తగిన వసతులు ప్రభుత్వం కలగజేయాలని స్వర్గ గ్రామంలో జరిగిన బాపట్ల తాలూకా స్వతంత్ర పార్టీ సభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

దగ్గుబాడు స్కీము క్రింద రైతులను ముందుగా అభివృద్ధి పన్నులు చెల్లించాలనడానికి ఈ సభవారు అసమ్మతి ప్రకటించారు. ప్రభుత్వమే కాలవలనవసాము ఖర్చుచేసి ఈ పథకం పూర్తి చేయాలని కోరారు.

ఈ సభకు తాలూకాలోని అన్ని ప్రాంతాలనుండి వచ్చిన 800 మంది ప్రతినిధులు, 1000 మంది ప్రేక్షకులు వచ్చారు. నెల్లూరు జిల్లా స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి (ఎం. ఎల్. సి.) పతాక ఆవిష్కరణ చేశారు. శ్రీ బంధ్లా చినబాపయ్య శెట్టి ప్రతినిధుల సభకు అధ్యక్షతవహించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ తాటికొండ రమణయ్యగుప్త అందరికీ స్వాగతము చెప్పారు.

రాష్ట్ర స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ లేళ్ళ కృష్ణమ్మ, శాసనసభా స్వతంత్రపార్టీ ఉపనాయకులు శ్రీ పి. రాజగోపాల్ నాయుడు, కార్యదర్శులు పసుపులేటికోటేశ్వరరావు, మహమ్మదీ ఖాన్‌లోధి, కర్నూలుజిల్లా స్వతంత్రపార్టీ కార్యదర్శి యెడ్వెడ్డు, గుంటూరు జిల్లా స్వతంత్రపార్టీ కార్యదర్శి బి. ని. శివయ్య (ఎం.ఎల్.ఏ), సహాయ కార్యదర్శి పుల్లెల రత్తయ్య, గుంటూరుజిల్లా అఖిల వర్తక సంఘ కార్యదర్శి కే. రోశయ్యగుప్త, రేపల్లెతాలూకా స్వతంత్రపార్టీ అధ్యక్షులు డాక్టర్ ఎం. వి. కృష్ణారావు, రాష్ట్ర వెనుకబడిన జాతుల కార్యదర్శి శ్రీ ఎన్. వీరాచారి ప్రతినిధుల సమావేశంలో ఉపన్యసించారు.

సభలో గోరంట్ల హనుమంతరావు, ఎం. దేవదత్తు, కరణం రాజారావు, షేకు హాసాన్‌సాహెబ్, తాటికొండ రమణయ్యగుప్త, గూడూరు అంకమ్మ, పుల్లెల రత్తయ్యగార్లు తీర్మానాలు ప్రవేశపెట్టారు.

మహాసభకు ముందు 60 జతల ఎడ్లతో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా ఊరేగింపు జరిగింది. మహాసభకు శ్రీ పసుపులేటి కోటేశ్వరరావు అధ్యక్షతి వహించారు. శ్రీయుతులు లేళ్ళ కృష్ణమ్మ, కె. రోశయ్య, పి. రాజగోపాల్ నాయుడు, శ్రీ ఎన్. జి. రంగా ప్రభృతులు ఈ సభలో ప్రసంగించారు.

స్కూల్ ఫైనల్ ప్రైవేటు అభ్యర్థుల మార్కులు

హైదరాబాదు, జనవరి 6: 1960 అక్టోబరులో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు కూర్చున్న ప్రైవేటు ఉపాధ్యాయుల మార్కులు ఈ వారంలో వారికి పంపుతారు.

విశ్వవిద్యాలయాల కోర్సులలో ప్రవేశించటానికి కావలసిన మార్కులు సంపాదించిన అభ్యర్థులూ, ప్రభుత్వోద్యోగాలకొరకు ప్రయత్నించే అభ్యర్థులూ, 1961 ఏప్రిల్ మాసంలో జరగనున్న టి. ఎస్.ఎల్.సి పరీక్షకు (సెకండరీ గ్రేడు, లేక చేనేత సీనియర్ గ్రేడ్) ప్రయివేటుగా హాజరు కావలసిన అభ్యర్థులూ ఈ నెల 20 వ తేదీలోగా ప్రభుత్వ ఖజానాలో ఋసుము చెల్లించి దరఖాస్తు పత్రాలను నిర్ణీత పద్ధతిలో ఈ నెల 25 వ తేదీలోగా ప్రభుత్వ పరీక్షల కమిషనరుకు చేరేటట్లు పంపుకోవాలి.

వివరాలు జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా తెలుసుకోవచ్చును.

బెల్జియం సమ్మెదార్ల విధ్వంసక చరలు

బ్రసెల్స్, జనవరి 8: బెల్జియం సమ్మె సందర్భంలో నేడు మరికొన్ని విధ్వంసక చర్యలు జరిగాయి. లీజ్-నమూర్ మధ్య రైలుమార్గం డైనమైట్ చేయడంతో, రైలుపట్టాలు తప్పింది. జర్మన్ సరిహద్దులో మరో చోట కూడా రైలు పట్టాలు తప్పింది. ఎలెక్ట్రిక్ కేబుల్స్, తదితర సామాన్లు ప్రేల్చివేశారు.

బొగ్గుగనుల ప్రాంతంలో పాఠశాల, పన్నువసూలు కార్యాలయం, ధ్వంసం చేశారు. శుక్రవారంనాడు రీజ్ స్టేషను పై అల్లరిగుంపు దాడిచేసినపుడు జరిగిన కాల్పుల్లో గాయపడిన ఒకనిర్యాణ కారికుడు నేడు ఆస్పత్రిలో మరణించాడు.

కాథలిక్ పార్టీ అగ్రగణ్యత సభ్యులు కొందరు రేపు కాథలిక్ మంత్రులను కలుసుకుని పార్లమెంటు రద్దుచేయించి మార్చిలో ఎన్నికలు జరిపించాల్సిందిగా కోరుతారని తెలిపింది.



మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు

దక్షిణకూర్గు డివిజను, మెర్కారా, డిసెంబరు 26, 1960

అమ్మకపు నోటీసు

ఈ క్రింద ఇవ్వబడిన కలపయొక్క రకములు, పరిమాణములు, కూర్గు కలప డిపో, హుణ్‌సూరులో, జిల్లా ఫారెస్టు ఆఫీసరుచేత బహిరంగ వేలము చేయబడునని యీ నోటీసుద్వారా అందరికీ తెలుపబడుచున్నది.

రకములు	పరిమాణములు		
టేకు మొద్దులు	85,000—0	ఘ. అడుగు	
*బిటి ,,	9,000—0	,,	
హలోని ,,	25,000—0	,,	
మద్ది ,,	30,000—0	,,	
నంద ,,	25,000—0	,,	
అడవి మాను	30,000—0	,,	
టేకు గడలు	4,000—0	గడలు	
కోసిన పరిమాణములు	10,000—0	ఘ. అడుగు	

అమ్మకపు తేదీ	దినము
23-1-61	సోమవారము
24-1-61	మంగళవారము
25-1-61	బుధవారము

*(షిప్పుమెంటు రకపు మొద్దులు చేర్చి)

"షిప్పుమెంటు రకపు రోసువుడ్ మొద్దులు":-1961 జనవరి 23 సోమవారం ఉ॥ 10 గంటలకు ప్రారంభింపబడును. తరువాతి ఇతర రకములు 1961 జనవరి 23, 24, 25 తారీఖులలో, అమ్మబడును.

అమ్మకపు నిబంధనములకు, జిల్లా ఫారెస్టు ఆఫీసరు, దక్షిణ కూర్గు డివిజన్, మెర్కారా వారికి దరఖాస్తు చేయవలెను.

వి. పి. నాగమల్లప్ప,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
దక్షిణ కూర్గు, మెర్కారా డివిజన్.

టెండరు నోటీసు

బ్లాకు డెవలపుమెంటు ఆఫీసరు, పంచాయతీ సమితి, గిద్దలూరు

పై పంచాయతి సమితిలోని యీ క్రింది పనులకు వేరువేరుగా సీలువేసిన టెండర్లు 16-1-61 తేది సా॥ 8 గంటలకు మించకుండా పంపుకొనవలెను. టెండరు అదే తేదీన గిద్దలూరు పంచాయతి సమితి ఆఫీసులో సా॥ 8-30 గంటలకు బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసరుగారిచే తెరువబడును.

క్ర. సం.	పని పేరు	అంచనా మొత్తము	దరావతు సొమ్ము	టెండరు ఫారం ఖరీదు
1.	రాచర్ల నుండి సోమిదేవిపల్లె రోడ్డుకు 8 చేరి. మైలు 2/0 నుండి 5/2 వరకు	రు 6500/-	రు 162/-	రు 3/-
2.	ముండ్లపాడునుండి, బురుజుపల్లెగోడ్డుకు చేరు. 0/0 మైలు నుండి 2/2 మైలువరకు.	రు 4000/-	రు 100/-	రు 3/-

టెండరుఫారము దాఖలుచేయు ఆఖరు తేది 16-1-1961 బయానా సొమ్ము "పంచాయతి సమితి ఫండ్సు, గిద్దలూరు" క్రింద గిద్దలూరు సబ్ ట్రెజరీలో చెల్లించవలెను. టెండరుఫారములు గిద్దలూరు పంచాయతి సమితిలో పొందవచ్చును. ఇతర వివరములు, షరతులు గిద్దలూరు పంచాయతి సమితి ఆఫీసునుండి పొందవచ్చును.

టెండరు ఫారములు ఇతరులకు మార్చగూడదు.

(సం) యస్. అబ్దుల్ గఫూర్.
బ్లాకు డెవలపుమెంటు ఆఫీసరు, గిద్దలూరు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 32

డివిజనల్ సూపరింటెండెంట్, దక్షిణరైల్వే, విజయవాడవారు ఈక్రింద తెలిపిన పనులకు సీలువేసిన టెండర్లను, 30-1-61 వ తేదీ మ॥ 12 గంటలకు మించకుండా చేరునట్లు పంపగోరుచున్నారు.

వరుస నెం.	పని వివరము	కంట్రాక్టు మొత్తము సుమారు	చెల్లించ వలసిన ధరావత్తు
		రు.	రు.
1.	సామర్లకోట - కాకినాడ బ్రాంచి 390/19-20 నుండి 400/3 మైలు మధ్యగల దూరములోని కంకరకొఱత భర్తీ చేయుటకై రైల్వేలైను పొడుగునా 2½" గుండ్రని గట్టిరాతి కంకర సప్లయిచేయుట	67,000	2010
2.	విజయవాడ-బాలేరు సెక్షన్‌లో 278/21 నుండి 285/12 మైలువరకు గల రైల్వేలైను పొడుగునా 1½" మరియు 2½" గుండ్రని గట్టిరాతి కంకర సప్లయిచేయుట	38,000	1040

గమనిక: (1) టెండరు ఫారములు విక్రయించుటకు ఆఖరు తేదీ: 27-1-61 మ॥ 3 గంటలకు.

(2) చీఫ్ క్యాషియరు మద్రాసు, లేక డివిజనల్ పేమాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడ వారికి యెర్నెస్టు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేది: 28-1-61 మ॥ 12 గంటలు.

(3) చీఫ్ క్యాషియరు మద్రాసు లేక డివిజనల్ పేమాస్టరు, దక్షిణ రైల్వే విజయవాడ, లేక యీ దక్షిణ రైల్వేమీది యే స్టేషను మాస్టరుకు గాని టెండరు ఫారము ఖరీదు క్రింద రు 10/- చెల్లించి పొందిన రసీదును దాఖలుచేసి, డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్ బ్రాంచి) విజయవాడవారినుండి టెండరు ఫారములు పొందవచ్చును.

(4) టెండరు ఫారములకు చెల్లించిన సొమ్ము యే పరిస్థితిలోను తిరుగు జమకాదు. ఇతర వివరములు డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్ బ్రాంచి), దక్షిణ రైల్వే, విజయవాడ వారినుండి పొందవచ్చును.

మోటారు రవాణా సౌకర్యాలు

లారీల, బస్సుల యజమానుల అసంతృప్తి

కర్నూలు, జనవరి 1: కర్నూలుజిల్లా, బస్సుల, లారీల యజమానులు ప్రదేశ్ కాంగ్రెసుసంఘ సభ్యుడు శ్రీ వై. మహానంది రెడ్డి అధ్యక్షతన సమావేశమై, జిల్లా బస్సుల, లారీల యజమానుల సంఘాన్ని స్థాపించారు.

పై యజమానులకు సకాలంలో, సక్రమంగా 'పైర్లు' దొరకడంలేదని, రవాణా రులు జిల్లాలో చాల గ్రామాలకు సరిగా లేవు. కాని ప్రభుత్వం బస్సులు, లారీలనుండి ఎక్కువగా పన్నులు వసూలు చేయడంలో వున్న శ్రద్ధ యజమానులకు అవసరమైన వసతులను కల్పించకపోవడం దురదృష్టకరం' అని తీర్మానించారు.

ఏమ్మట క్రిందివారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులు షరాపు గిడ్డయ్య, ఉపాధ్యక్షులు యం. ఎ. అజీజ్, కోశాధికారి కె. ఇదుర్ సాహెబ్, ప్రధాన కార్యదర్శి పి. హనుమంతరెడ్డి, సభ్యులు శ్రీయుతులు ఎ. రామచంద్రారెడ్డి, యం. సత్యనారాయణ, వై. మహానందిరెడ్డి, జి. మాధవరావు.

గుంటూరులో టైర్ల సప్లయి

గుంటూరు, జనవరి 3: గుంటూరులోని టైర్ల వ్యాపారులు గుంటూరుజిల్లా టైర్ డీలర్ల అసోసియేషనుగా ఏర్పడి తమకు వచ్చిన కోటాలలో మూటికి 70 వంతులను గుంటూరు జిల్లా లారీ యజమానుల సంఘానికి పంపిణీ చేశారు. మిగిలిన 30 వంతులను గుంటూరు జిల్లా బస్సు యజమానులకు, లారీల సంఘంలో సభ్యులుకానివారికి అమ్ముతున్నారు. అయినప్పటికీ గుంటూరుజిల్లా లారీ యజమానుల సంఘం అసంతృప్తితోవుండి, తన అవసరాలు తీరడంలేదంటున్నది.

గుంటూరు జిల్లాలో బస్సు సర్వీసుల జాతీయకరణ సందర్భంలో గుంటూరు బస్సు డిపో ఆవరణలో స్టాండర్డ్ వాక్యూమ్ ఆయిల్ కంపెనీ వంపులకు ఉన్నతాధికారులు, పురప్రముఖులముందు ప్రారంభోత్సవం జరిగింది. రోడ్డురవాణా కార్పొరేషన్ ప్రధాన నిర్వహణాధికారి శ్రీ గురుప్రసాద్ ఈ ప్రారంభోత్సవం జరిపారు. స్వల్పకాలంలోనే బస్సులకు మానే సప్లయి ఏర్పాట్లు చేసినందుకు కంపెనీ వారిని అభినందించారు. (స్వ. వి.)

గుజరాత్‌లో ఆంధ్ర పొగాకు రైతులపర్యటన

గుంటూరు, జనవరి 7: పొగాకు నిల్వరణ అసోసియేషను ఆఫీసరు శ్రీ పి. రామాచారులుతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని పొగాకు ఉత్పత్తి దారులు అయిదుగురు శ్రీయుతులు ఎం. అంకయ్య (ఒంగోలు) టి. చక్రరెడ్డి (కమలాపురం, వరంగల్లు జిల్లా) ఎం. వి. రామారావు (కొవ్వూరు, పశ్చిమగోదావరి) నుల్లెల పద్మనాభరావు (ఇబ్రహీంపట్నం, కృష్ణాజిల్లా) బొంబాయి, గుజరాత్ లలో పర్యటనకు వెళ్ళారు. ఐ. ఎల్. టి. డి. కంపెనీ ఏర్పాటుచేసిన ఈ పర్యటనలో వారు ఉత్తర గుజరాత్‌లో పర్చేసియా పొగాకు పండించడం, క్యూరి చేయడం పరిశీలిస్తారు. (స్వ. వి.)

ది ఈస్టన్ షిప్పింగ్ కార్పొరేషన్ లిమిటెడ్

మద్రాసు - నాగపట్నం/స్ట్రెయిట్స్



t. s. s. "స్టేట్ ఆఫ్ మద్రాస్"

మద్రాసునుండి 26-1-1961 తేదీన బయలుదేరును.
నాగపట్నంనుండి 27-1-1961 తేదీన బయలుదేరును.

ఇతర వివరములు వ్రాయండి: ఏజెంట్:

కే. పి. పి. షేక్ మహమ్మద్ రావుథర్ & కంపెనీ,

41, లింగిచెట్టివీధి, మద్రాసు-1. ఫోన్: నెం 4972 తంతి: 'EASTSHIPCO'

నాగపట్నం. ఫోన్: నెం. 72, తంతి: "EASTSHIPCO"

కెన్యాత్తా ప్రభృతి జాతీయ నాయకుల విడుదలకు విజ్ఞప్తి

లండన్‌కు ఒక ప్రతినిధివర్గాన్ని గూడా పంపాలని కెన్యాలో నిరాజకీయపక్షాల నిర్ణయం

నైరోబీ, జనవరి 8: జోమో కెన్యట్టా ఆదిగాగల జాతీయ నాయకులను వెంటనే విడిచిపెట్టాలని కెన్యా జాతీయ కాంగ్రెస్, కెన్యా స్వతంత్ర పక్షం, తూర్పు ఆఫ్రికా గోవన్సింగ్ ప్రతినిధుల సమిష్టి సమావేశం నేడు కోరింది.

కెన్యా ఆఫ్రికన్ జాతీయ సంఘాల అధ్యక్షుడు శ్రీ జేమ్స్ గిథుగు ఈ సమావేశానికి అధ్యక్షతి వహించారు. ఈ సమావేశానికి 80 మంది ఐరోపియనులను ఆహ్వానించారు కాన్నివారుసమావేశానికి రాలేదు.

"శ్రీ జోమో కెన్యట్టా కెన్యాకు ఏకైక నాయకుడు. దేశానికి శాంతి, రాజకీయ భద్రతా, ఆర్థిక స్థిరత్వం, చేతూర్పు గల ఒకే ఒక వ్యక్తి. శ్రీ జేమో కెన్యట్టానూ తదితర రాజకీయ నాయకులనూ వెంటనే విడుదల చేయాలి" అని ఈ సమావేశం తీర్మానించింది.

కెన్యా ప్రజలలోని అన్ని వర్గాల వారూ శ్రీ జోమో కెన్యట్టా, ఆదిగాగల జాతీయ నాయకులందరినీ విడుదల చేయాలని కోరుతున్నప్పుడు వారిని ఇంకా నిర్బంధంలో ఉంచటం అక్రమమూ అన్యాయమూ అని ఈతీర్మానం వివరించింది.

శ్రీ గిథును నాయకత్వాన ఉన్న ఒక ప్రతినిధి బృందం సేటింగ్ లండన్ బయలుదేరి గలదని అనుకుంటున్నారు. ఈ బృందం బ్రిటన్ వలసల కార్యదర్శి శ్రీ ఇనూన్ మాక్లియోడ్‌ను కలుసుకొని శ్రీ కెన్యట్టా ప్రభృతుల విడుదలను పునరభ్యర్థించగలదని తెలుస్తున్నది.

గోవా విముక్తికి సత్వర చర్యలు

భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ తీర్మానం

కోయంబత్తూర్, జనవరి 9. ప్రస్తుతం ఇక్కడ సమావేశం అవుతున్న అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు 26 వ సమావేశం గోవా, ఆల్జీరియా, కాంగో, క్యూబాలపై నాలుగు తీర్మానాలను ఆమోదించింది.

'వలసపాలనుంచి విముక్తి కల్పించటం ప్రధాన కార్యక్రమంగాఉంటూ, వలసవాదాన్ని తుడుచుటానికి ఐక్యరాజ్యసమితియావత్తూ ఏకగ్రీవంగా దీక్షబూనిఉన్న ఈ సమయంలో భారతి గడ్డమీద పోర్చుగీసువారు తిష్ఠవేసుకుని కూర్చోవటం కేవలం అసహజంగా వుంది" అన గోవాపై ఆమోదించిన తీర్మానంలో ఈ సమావేశం పేర్కొన్నది.

గోవా విముక్తి సమితిలోపల, వెలుపల గూడా వీలైనంతవరకు సమస్త చర్యలు తీసుకొనవలసినదిగా భారత ప్రభుత్వాన్ని కోరింది.

ఇప్పుడు జోమో చనిపోయిన మాజీ పోర్చుగీసుప్రాంతాలు దాద్రా నగర్ హవేలీలను ఇంకా విమోచనం జరగనివ్వకుండా భారతి యూనియన్‌లో పూర్తిగా కలిపివేయాలనికూడా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సమావేశం కోరింది.

కాంగ్రెస్ సభ

తంతీతపాల శాఖకు తాకిడి

సర్దార్ నగర్, జనవరి 8: కాంగ్రెసు మహాసభలకు వచ్చే ప్రతినిధుల, ప్రేక్షకుల, సౌకర్యానికై తంతి తపాలాశాఖవారు 1.70 మైళ్ల కేబుల్సును, 8.58 మైళ్ల తీగను, పేలాగు. 80 వేల తపాలాలు పోగు జేసేందుకు 18 లెటర్ బాక్సులను ఉంచారు. ఒక్కొక్క దానికి ఒక్కో పోస్టుమన్‌ను నియమించారు. 370 మంది యార్డర్లను తీసుకోవటం, బట్వాడా చేయడం, జరిగింది. రోజుకు గంటకు 300 టెలిఫోన్ కాల్సుబుక్ అయ్యాయి. రోజుకు 250 ట్రంక్ కాల్సు సగటున బుక్ అయ్యాయి.

సమ్మెచేసిన కేంద్ర సిబ్బందిపై కేసులు

దేశీయాంగ మంత్రికి విజ్ఞప్తి

జబల్‌పూర్, జనవరి 8: గత సెప్టెంబరులో కేంద్ర ఉద్యోగుల సమ్మెలో పాల్గొన్న వారిపై ఇంకా జరుగుతున్న విచారణలను సమీక్షించడానికి నిష్పాక్షికులైన వారితో సంఘం నియమించాలని దేశీయాంగ మంత్రి శ్రీ పంత్‌ను తాము, శ్రీయుతులు ఇ. వి. కె. సంపత్ కె. టి. కె. తంగమణి వాజ్‌పాయి, కలసి ఒక లేఖను వ్రాసినట్లు రక్షణ సిబ్బంది సమాఖ్య ఉపాధ్యక్షులు శ్రీ యస్. యం. చెట్టీ నేడు చెప్పారు. ఇంకా 778 మంది పై చర్యతీసుకోవాలనిఅధికారులు ఉద్దేశిస్తున్నట్లు తెలిపారు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 32

డివిజనల్ సూపరింటెండెంట్, దక్షిణరైల్వే, విజయవాడవారు ఈక్రింద తెలిపిన పనులకు సీలువేసిన టెండర్లను, 30-1-61 వ తేదీ మ॥ 12 గంటలకు మించకుండా చేరునట్లు పంపగోరుచున్నారు.

వరుస నెం.	పని వివరము	కంట్రాక్టు మొత్తము సుమారు	చెల్లించ వలసిన ధరావత్తు
		రు.	రు.
1.	సామర్లకోట - కాకినాడ బ్రాంచి 390/19-20 నుండి 400/3 మైలు మధ్యగల దూరములోని కంకరకొఱత భర్తీ చేయుటకై రైల్వేలైను పొడుగునా 2½" గుండ్రని గట్టిరాతి కంకర సప్లయిచేయుట	67,000	2010
2.	విజయవాడ-బాలేరు సెక్షన్‌లో 278/21 నుండి 285/12 మైలువరకు గల రైల్వేలైను పొడుగునా 1½" మరియు 2½" గుండ్రని గట్టిరాతి కంకర సప్లయిచేయుట	38,000	1040

గమనిక: (1) టెండరు ఫారములు విక్రయించుటకు ఆఖరు తేదీ: 27-1-61 మ॥ 3 గంటలకు.

(2) చీఫ్ క్యాషియరు మద్రాసు, లేక డివిజనల్ పేమాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడ వారికి యెర్నెస్టు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేది: 28-1-61 మ॥ 12 గంటలు.

(3) చీఫ్ క్యాషియరు మద్రాసు లేక డివిజనల్ పేమాస్టరు, దక్షిణ రైల్వే విజయవాడ, లేక యీ దక్షిణ రైల్వేమీది యే స్టేషను మాస్టరుకు గాని టెండరు ఫారము ఖరీదు క్రింద రు 10/- చెల్లించి పొందిన రసీదును దాఖలుచేసి, డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్ బ్రాంచి) విజయవాడవారినుండి టెండరు ఫారములు పొందవచ్చును.

(4) టెండరు ఫారములకు చెల్లించిన సొమ్ము యే పరిస్థితిలోను తిరుగు జమకాదు. ఇతర వివరములు డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్ బ్రాంచి), దక్షిణ రైల్వే, విజయవాడ వారినుండి పొందవచ్చును.

గంటల పంచాంగం

శార్వరినామ సం॥ పుష్య బ॥ అష్టమి
1961 సం॥ జనవరి 10 మంగళవారం
సం॥ అష్టమి రా. 8-36 చిత్త రా. 3-36
వర్జ్యం ప. 11-9 ల 12-48 కు.
బ॥ నవమి జనవరి 11 బుధవారం
బ॥ నవమి రా. 8-6 స్వాతి. రా. 3-27
వర్జ్యం ప. 9-10 ల 10-46 కు.

ఆంధ్రపత్రిక

ఒకులేయని యొసరించిన
పరపర యప్రియము తన మనంబున కగుదా
కొరుంకు పని సేయుమనికి
కళాయుణము పరమధర్మపథముల్ తెల్లన్.
(మహాభారతము)

శార్వరినామ సం॥ పుష్య బ॥ అష్టమి
మంగళవారం

కాంగ్రెస్ మహాసభ

కాంగ్రెస్ 66-వ మహాసభ సమాప్తం అయింది. ఈ సభలో కూడా పూర్వపు సభలలో లాగానే కొన్ని ముఖ్యమైన తీర్మానాలను ఆమోదించారు. ఇందులో ఎన్ని తీర్మానాలు నిజంగా అమలు జరుగుతాయో, ఎన్ని జరగవో ఎవరూ చెప్పలేరు. ఇదివరకు ఆమోదించిన తీర్మానాలలో కొన్ని అమలుజరగడానికి ఏండ్లు కు ఏండ్లే పట్టింది. ఇప్పుడు కూడా అట్లా జరగదని అనుకునే వీలు అంతగా కన్పించదు. అంతే గాక ఈ తీర్మానాలలో ఎన్ని సిద్ధాంత ప్రేరకములుగా, ఎన్ని దేశంలోని పరిస్థితులకు అనుకూలంగా వున్నాయో, ఎవరికి వారే ఆలోచించి తెల్సుకోవలసినవిషయం. ఈసభ ప్రత్యేక పరిస్థితులలో జరిగింది; ఇంకో సంవత్సరంలో దేశంలో ఎన్నికలు జరుగనున్నవిగనుక, ఇంతకు ముందు జరిగినవాటికంటే ఈసభ కొంత విశిష్టం అవుతున్నది. అందువల్ల ఈ సభలో పూర్వం కన్నా కాంగ్రెస్‌లో, దేశంలో ఐకమత్యభావాన్ని పెంపొందించడాన్ని సంస్థలో క్రమశిక్షణ అభివృద్ధినిగురించిన మాటలు విశేషంగా వినిపించాయి. కేవలం ఈ మహాసభ ఆమోదించిన తీర్మానాలలో ఏవి ముఖ్యం అయినా, ఏవి ముఖ్యంగాకపోయినా రెండు తీర్మానాలు మాత్రం అతి ముఖ్యమైనవిగా కన్పిస్తున్నాయి. ఒకటి: కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికకు సంబంధించినది; రెండు; పంచాయతీరాజ్య నిర్మాణానికి చెందినది. ఇందులో ఎన్నికల ప్రణాళికాతీర్మానంలో ఏదో కొత్తదనం వుంటుందని ఆశించవలసిన అవసరంలేదు. సోషలిస్టు సమాజ నిర్మాణం, ప్రణాళికాపద్ధతి అభివృద్ధి, ప్రభుత్వ రంగం విస్తరణ, నిరుద్యోగనివారణ, ఆహార ధాన్యాలవిషయంలో స్వయం సమృద్ధి, పరిశ్రమల విషయంలో స్వయం సహాయకస్థితి మొదలైన అంశాలన్నీ ఇప్పటికి పదిపన్నెండేళ్లుగా వింటూనే వున్నాము. ఈ వ్యవధిలో ఏదో అద్భుతమైన వృద్ధి సాధించామని అనుకుంటున్నప్పటికీ, ఆ అభివృద్ధి ప్రజల దైనందిన జీవితంలో ఎక్కడా ప్రతిఫలించడంలేదు. వారి జీవితం ఈ పన్నెండేళ్ళలోను అతి దైన్యంగా తయారైంది. ప్లానింగు పద్ధతి అభివృద్ధి మంచిదేగాని, దానివల్ల దేశంలో అధికసంఖ్యాకులయిన ప్రజలు పొందుతున్న లాభం ఏమిటో పరిశీలన చేసుకోవలసిన అవసరం ఇప్పుడు కాంగ్రెస్‌కు, ప్రభుత్వానికికూడా కల్గుతున్నది. ఈరకమైన ఆత్మపరీక్ష విషయంలో అసక్తి అన్నది ఎక్కడా కాంగ్రెస్ చేసిన తీర్మానంలో కన్పించదు.

దీని తర్వాత ముఖ్యమైనది పంచాయతీరాజ్య నిర్మాణం విషయమైన తీర్మానం. ఈ తీర్మానంలో గ్రామీణ జీవితంలో పెద్దవిప్లవం ఏదో వస్తుందని, గ్రామీణజనంపై ప్రభుత్వ సిబ్బంది పెత్తనం తగ్గిపోతుందని అంటున్నారు; కాని ఇది ఇంతవరకు ఈ పద్ధతి అమలుజరుగుతున్న రాష్ట్రాలలో ఎక్కడా కన్పించడం లేదు. పైగా అధికారుల ప్రమేయం అధికం అయిపోతున్నది. అయితే, పంచాయితీలకు అధిక అధికారాలు ఇస్తే ఇప్పుడు వున్న పరిస్థితి సర్దుబాటు అయిపోయి, ప్రజాస్వామ్యం పుష్టివంతంగా పకసిస్తుందని పెద్దలు కొందరు సర్దార్‌నగర్‌లో ప్రసంగించారు; కాని, ఆ అధికారాలు ప్రజలకు పంచాయితీల పేరుమీదుగా ఇవ్వడానికి వీరు సిద్ధంగా వున్నారా? మరి ఈ పంచాయితీలను సర్వాధికారయుక్తం చేస్తే ప్రజాస్వామ్యం, సోషలిజం రెండూ దేశంలో అవతరిస్తాయా? లేక, ఇప్పుడు దేశంలో రాష్ట్రస్థాయిలో ఇంకా ఇతరత్రాను కన్పిస్తున్న అధికారన్యామోహ ప్రాబల్యానికే దారితీస్తాయా? పూర్వం భూమిసంస్కరణల పేరున జరిగిన హంగామా అంతా ఇక ఈ పంచాయితీ రాజ్యస్థాపన పేరుమీదుగా జరిగే ఎత్తు తప్ప మరొక సూచన ఇందులో గోచరించడం లేదు.

విదేశాంగనీతిని గురించి తీర్మానం, దానిపై నెహ్రూ ప్రసంగాలు ఇవి పరిపాటి అయిన పనియాలే. అయితే ఇక్కడకూడా ఒక తబ్దీలు స్పష్టంగా కన్పిస్తున్నది. కాంగ్రెస్ తీర్మానంలో, పంచశీల మొదలైన పాతవిషయాలతో పాటు, దురాక్రమణను నిరోధించడం, దురాక్రమణకు గురిఅయిన ప్రాంతాలనుంచి చైనావారిని పంపివేయడం, మొదలైన అంశాలు తీర్మానంలో వున్నాయి. అయితే ఈ తీర్మానం అస్పష్టంగా వుంది. కాశ్మీర్ ప్రసక్తి ఎక్కడా లేదు; చైనా ప్రసక్తి వున్నది కాని, దానికీ, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికీ పొందు కుదరడంలేదు. పొందు కుదురుతున్నదని వాదించేవారు వుండకపోరు. అది ద్రావిడప్రాణాయామం చేసినట్లు వుంటుంది. చైనా ఆక్రమించుకున్న భూభాగాన్ని తిరిగి భారతదేశం అధీనంలోకి తెచ్చుకోడానికి కేంద్రప్రభుత్వం ఏమిచేస్తుంది? ఏమిచెయ్యాలని ఈ తీర్మానం నిర్దేశిస్తున్నది? ఈ ప్రశ్నలకు ఎక్కడా ఇందులో ప్రత్యుత్తరం లేదు. ఎన్నికల ప్రణాళిక తీర్మానంలోమాదిరిగానే, ఇందులో కూడా ధర్మసూక్తులను చర్విత చరణం చేయడం మాత్రమే వుంది.

భావన్‌నగర్ కాంగ్రెస్ మహాసభ అంతా ఈ రకమైన సూత్రాలను వల్లెవేయడంతోనే సమాప్తమైంది. వీటికీ, ముందు ముందు జరిగేపనులకు ఏవిధంగా సంబంధం కుదురుస్తారో వేచి వుండి చూడవలసిన విషయం.

ఢిల్లీకి నెహ్రూ ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 9: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధి, భావనగర్ కాంగ్రెసు మహాసభలలో పాల్గొని ఇవాళ రాజధానికి తిరిగి వచ్చారు.

మద్రాసు కలకత్తా మార్గం గుంటూరుమీదుగా మళ్లింపు

రెండేళ్లలోపూర్తి: ఎక్ ప్రెస్, మెయిల్ రైళ్లలో ఏదో ఒకటిమాత్రం నడిపే ఆలోచన

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జనవరి 9: విద్యకు, వర్తకానికి ప్రసిద్ధిచెందిన గుంటూరు పట్టణం ఇక రెండేళ్ళవాటికి భారత రైలుమార్గాలమీద ప్రధాన పట్టణంగా మార్పు చెందుతుంది. రైల్వేశాఖ ఉన్నతాధికారి ఒకరు నే డీవిషయాన్ని ఇక్కడ చెప్పారు.

అన్నిగూడ్సు, ప్యాసింజరు రైళ్లు ఒక మెయిల్ లేదా ఎక్స్‌ప్రెస్ బండి చుండూరునుంచి మళ్ళించి గుంటూరుమీదుగా విజయవాడకు నడుపుతారు.

చుండూరునుంచి గుంటూరుకు కొత్తగా బ్రాడ్ గేజిని వేయడం, గుంటూరు విజయవాడల మధ్య మార్గాన్ని బ్రాడ్ గేజిగా మార్చు రెండేళ్లలో పూర్తి కాగలదని, ఇప్పటికే ఈపని పూర్తిగా జరుగుచున్నదని ఆయన అన్నారు.

(స్వ. వి.)

పి. డబ్ల్యు. డి. ఉద్యోగుల పరస్పరసంఘం గుర్తింపు రద్దు

హైదరాబాద్, జనవరి 9: హైదరాబాద్ పబ్లిక్ వర్క్సు శాఖ ప్రత్యేక విభాగపు ఉద్యోగుల సహకార పరస్పర సంఘం గుర్తింపును సహకార సంస్థల జాయింట్ రిజిస్ట్రారు రద్దుచేసి ఒక లిక్విడేటరీ ను నియమించారు.

ఈ సందర్భంగా జరిగిన విచారణలో 1956 నుండి ఈ సంస్థకు ఎన్నికలు జరుగలేదనీ, చట్టప్రకారం ఉంటవలసిన కనీస సభ్యులుకూడా ఈ సంస్థలో లేరని, సభ్యుల బద్దనుండి సంఘానికి 6386-75 పైసలు ఆదాయం, 736-56 పైసలు వడ్డీ రావలసి ఉందనీ, సంఘం ఎడల ఎవరికీ ఆసక్తి లేదనీ వెల్లడయింది.

చేనేత వస్త్రాల ఎగుమతి

సరుకు నాణ్యతపై త్వరలో అదుపు

న్యూయార్కు, జనవరి 8: భారతీయ చేనేత వ్యాపారం గురించి పరిశీలనలుచేస్తూ, అధికారులు ఈ నూతన సంవత్సరంలో వెనుకటికన్నా ఎక్కువ వివేకంతోనూ, విచక్షణాజ్ఞానంతోనూ వ్యవహరిస్తే, విదేశాలలో భారత వ్యాపారం సంతృప్తికరంగా సాగుతుందని వెల్లడి చేశారు.

విదేశాలలో మద్రాసు చేనేత వస్త్రాలకు అధిక ఆదరణ వుంది. ఆ విషయాన్ని వూతగా తీసుకుని, భారత వ్యాపారులు, ఎక్కువ సరకును ఎగుమతిచేసి, సత్వరంగా అధిక లాభాలు గడించటానికి ప్రయత్నాలు చేసి వ్యాపారం తలక్రిందులు చేశారు. ఈ అల్లకల్లోల పరిస్థితికి అధికారుల అమాయకత్వం, అవివేకం తోడయింది.

భారత వ్యాపారులు మద్రాసు చేనేత వస్త్రాల ధరలను పెంచటంతప్ప విదేశీ వ్యాపారులకు కావల్సినంత సరకు సరఫరా చేయలేకపోయారు. భారత చేనేత పరిశ్రమతో సంబంధ బాంధవ్యాలను సుస్థిరంగా నెలకొల్పుకున్న విదేశీ ప్రముఖ సంస్థలు, క్రొత్త వారు భారతదేశంలో వ్యాపారానికి సిద్ధం కావటంతో వివరీతంగా దెబ్బ తిన్నారు. వ్యాపారంలో లాభం గడించాలనే ఆతృతతో భారత వ్యాపారులు చవక రకం వస్త్రాలు తయారుచేసి అమ్మారు. దాంతో విదేశీ కొనుగోలుదారు ధరకు తగిన ప్రతిఫలాన్ని పొందలేకపోయాడు.

ఈ విధంగా ఎన్నో పొరపాట్లు జరిగినప్పటికీ, భారతీయ వస్త్రాలపై మోజు అంతరించలేదు. భారతదేశంలో తమ వ్యాపార ఒడంబడికలు కొనసాగిస్తూనే వుంటామని ప్రముఖ విదేశీ వ్యాపార సంస్థలు వెల్లడి చేశాయి. ప్రస్తుత వుత్పత్తిపరిస్థితి చల్లారగానే, వ్యాపారం యథాస్థితికి వస్తుందని విదేశీ వ్యాపారులు ఆశిస్తున్నారు. భారత చేనేత వస్త్రాల నాణ్యత పరిమితి చేయటానికి త్వరలో చర్యలు తీసుకోబడుతున్నాయి.

అంతర్జాతీయ వ్యవస్థల ద్వారా క్వాలిటీ కంట్రోలును ప్రవేశపెట్టడంతో ఆహార ధాన్యాలు, తదితర సరకుల పరిస్థితి చక్కబడింది.

సమితి ప్రధానకార్యదర్శిపై దక్షిణాఫ్రికా ప్రభుత్వ వంచన

జాతి విద్వేష విధానంపట్లు ప్రజల నిరసన తెలియకుండా బందోబస్తు

కేప్‌టౌన్, జనవరి 9: దక్షిణ ఆఫ్రికా వర్ణవివక్షతా విధానాన్ని చర్చించే సందర్భంలో ఇక్కడికి వచ్చిన ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్ ఇంత వరకూ ప్రపంచానికి చెందిన సల్లవారినిగానీ, తెల్లవారినిగానీ కలుసుకోలేదు. ప్రదాని డాక్టర్ షెర్‌వోర్డ్ అతిథిగా ఉంటున్న శ్రీ హామర్‌షెల్డ్ పర్యటన కార్యక్రమాన్ని దక్షిణాఫ్రికా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది.

నేటి ఉదయం శ్రీ హామర్‌షెల్డ్‌ను కలుసుకోవాలని ప్రయత్నించిన కొందరు ఆఫ్రికనులను పోలీసులు వెళ్లిపోవలసిందిగా కోరారు. శ్రీ హామర్‌షెల్డ్‌కు ఏర్పాటుచేసిన రక్షణసిబ్బందిని దాటి ఇంతవరకూ ఒక ప్రభుత్వేతర వ్యక్తికీ అయినా ఆయనను కలుసుకోలేకపోయాడు.

దక్షిణాఫ్రికా జాతి విద్వేష విధానం

ప్రజల నిరసన హామర్‌షెల్డ్‌కు తెలియకుండా బందోబస్తు

కేప్‌టౌన్, జనవరి 8: జాతి వివక్షణ విధానాలకు అనుకూలంగానగి, ప్రతికూలంగానగి పెద్ద ఎత్తున జరిగే ప్రదర్శనలను చూసేందుకు శ్రీ హామర్‌షెల్డ్‌కు వీలు కలిగించటంలేదని, జోహానెస్‌బర్గునుంచి వెలువడే సండే టైమ్సు నేడు తెలిపింది. ప్రదర్శకులను అయినకాడికి ఎక్కడికి పడితే అక్కడకు తరుముకుంటూ వెళ్లమని అటేశాలు ఇచ్చారని, సమస్తమయిన ఏర్పాట్లు అతి రహస్యంగా వుంచుతున్నారని, విమానాల రాకపోకల వేళలు ఎవరికీ చెప్పకుండా మార్చివేస్తున్నారనీ, ఈ పత్రిక మొదటి పుటలో ప్రముఖంగా ప్రచురించింది. ప్రిటోరియాలోనూ, కేప్‌టవున్‌లోను మాత్రం రెండు రంగు జాతుల వారి సదర్శనలను శ్రీ హామర్‌షెల్డ్ చూడగలిగారు. ప్రభుత్వ భవనం బయట రెండు వర్గాల ప్రదర్శకులు పోటా పోటీలుగా ప్రదర్శనలు జరుపుతున్నారు.

నేడు జరిగిన ఒక సత్కారసభలో శ్రీ హామర్‌షెల్డ్ ప్రసంగిస్తూ, సమితిలో అనేక క్రొత్త ఆఫ్రికన్ రాజ్యాలుచేరినవని,

వీటికి ప్రపంచ వ్యవహారాలు అంతగా తెలియవని, పరిపాలనా అనుభవం కూడా తక్కువని, అయినా వీరు తమ వంతుపాత్రను నిర్వహించగలగడానికి తగు వోహదం కల్పించడమే తమ సమస్య అనీ వివరించారు.

కాంగో సమస్య

రౌండ్ టేబిలు చర్చలకు షాంబే ప్రాతికూల్యం

ఎలిజబెత్ విల్లి, జనవరి 9: కాంగో సమస్యపై లియోపాల్‌విల్‌లో జనవరి 26న, అధ్యక్షుడు కసవుబు ఏర్పాటు చేసిన రౌండ్ టేబిల్ చర్చలలో పాల్గొనడానికి కటాంగా ఆధ్యక్షుడు రూసీ షాంబేనిరాకరించాడు. ఈ చర్చలు లియోపాల్‌విల్‌లో గాకా, తన రాష్ట్రం రాజధానియైన ఎలిజబెత్ విల్‌లో జరగాలని ఆయనసూచించాడు.

నిన్నరాత్రి పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, "లియోపాల్‌విల్ అధికారులమంచిపనుల చేర్చుకోవలసింది ఏదీ లేదని ఆయన అన్నాడు.

రౌండ్ టేబిల్ సమావేశంలో పాల్గొనేట్లుగా, షాంబేకునన్నచెప్పారని, కసవుబు ప్రధానమంత్రిగా నామినేట్ చేసిన ఆల్బర్ట్ డెల్వాక్స్ ప్రత్యేక విమానంలో నిన్న ఎలిజబెత్ విల్ వచ్చారు.

ఇండోనీషియా రక్షణమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 7: ఇండోనీషియా రక్షణమంత్రి, సైనికదళాధిపతి, జనరల్ ఎ. హెచ్. నాసుటియన్ నేటి ఉదయం న్యూఢిల్లీ వచ్చారు. వారుభారతదేశంలో వాలుగురోజులు పర్యటించనున్నారు.

భారతి సైనికాధిపతి, జనరల్ తిమ్మయ్య నేటి సాయంకాలం వారి గౌరవార్థం విందు ఏర్పాటుచేశారు.

రేపు మధ్యాహ్నం వారు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్‌ను కలుసుకుంటారు.

టీ స్కోరు

బెంగుళూరు, జనవరి 9: పాకిస్తాన్ జట్టుతో జరుగుతున్న టెస్టులో క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుని జట్టు, ఇవాళ 6 వికెట్లు నష్టానికి 364 పరుగులు చేసి తమ ఇన్నింగ్స్ పూర్తిఅయినట్లు ప్రకటించింది. సర్వే కాయ్ 106 పరుగులు చేశారు.

70 వేల ఏళ్లనాటి మేక అస్థిపంజరం

ఇరాక్‌లో బయల్పడిన ఉదంతం

బాగ్దాద్, జనవరి 9: ఉత్తర ఇరాక్‌లోని ఆర్బిల్ తాలూకాలో ష్నైయిడర్ గుహవద్ద బయటపడిన జంతువుల ఎముకలను నిపుణులు పరిశోధించి మూడవుడు ప్రథమంగా మేకను, తర్వాత బహుశా గొర్రె, ఆవులను పెంపకం చేసి వుంటాడని చెప్పారు. ఆ గుహను త్రివ్వి పరిశోధిందడంవల్ల ఏడు అస్థిపంజరాలు బయటపడ్డాయి. వీటిని పరిశీలించటానికి ఒక అమెరికన్ నిపుణుడు త్వరలో రానున్నాడు.

ఆ అస్థిపంజరాలు 45,000 లేక 70,000 సంవత్సరాలనాటి మానవుడివి. ఆ ప్రాంతంలో మానవుడు నివసించినట్టు మానవుడు ప్రథమంగా స్థిరపాయం, జంతువుల పెంపకం చేర్చుకుంటున్న తొలియుగం నాటి శిథిలాలు బయటపడ్డవని వురాతన పరిశోధనల డైరక్టర్ జనరల్ వెల్లడి చేశారు.

ఉన్నత పాఠశాలల్లో సైన్సు బోధన

మెరుగుపర్చేందుకు ఆలోచనలు

న్యూఢిల్లీ, జనవరి 8: సెకండరీ పాఠశాలల్లో సైన్సు బోధనా పద్ధతులను అభివృద్ధి చేయడం, పరీక్షా విధానాలను సంస్కరించడం గురించి, అఖిలభారత సెకండరీ విద్యామండలి జనవరి 12 న ఇక్కడ సమావేశమైనప్పుడు చర్చిస్తుందని తెలిసింది.

ఈ సమావేశాన్ని కేంద్ర విద్యామంత్రి డా. శ్రీమతి ప్రారంభిస్తారు. ఉన్నత పాఠశాలలను హయ్యర్ సెకండరీ పాఠశాలలుగా మార్చే విషయంకూడా వీరు పరిశీలిస్తారు.

విధిగా ప్రాథమిక విద్యాబోధన

పిల్లలకు ఉచిత మధ్యాహ్న భోజనవసతి

అవనిగడ్డ, జనవరి 7: కృష్ణాజిల్లా అవనిగడ్డ పంచాయతీ సమితికి చెందిన యడ్లలంక ప్రాథమిక పాఠశాలలో 80 మంది బీద విద్యార్థులకు ఉచిత భోజన కేంద్రాన్ని తాసిల్దార్ శ్రీ జి. కోటేశ్వరరావు ప్రారంభించారు. గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ పైనేని రాజగోపాలరావు, బి. డీ. వో. శ్రీ కామేశ్వర శర్మ, గ్రామసేవకుడు శ్రీ రాఘవరావు పిల్లలకు వడ్డన చేశారు.

లేఖలు:

అర్చకుల భూములు: పడితరం నిర్ణయాలు

అయ్యా!

ఆంధ్రదేశంలో అర్చకులు—ట్రస్టీల మధ్య అవరిష్కృతంగానున్న దేవాలయ భూముల వంపిణీ నిమిత్తం ఒక రాజీపథకాన్ని ప్రవేశపెడుతూ, 1955 డిసెంబరులో అప్పటిఆంధ్ర ప్రభుత్వం ఒక ఉత్తరువు జారీ చేసింది. ఆ ఉత్తరువు ప్రకారం దేవాదాయభూములను ఆదాయాన్నిబట్టి తరగతులుగా నిర్ణయించి, తదనుగుణంగా సదరు భూములు అర్చకులు ట్రస్టీల మధ్య వంపిణీ చేయబడుచున్నవి.

ఈ పథకాన్ని అనుసరించి భూముల ఆదాయాన్ని నిర్ణయించడంలో అర్చకులకు అన్యాయం జరుగుచున్నది. ఈ ఆదాయమును — ట్రస్టీలు, లేదా దేవాలయాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, గ్రామోద్యోగుల ఫలసాయ అంచనాలనుబట్టి తయారు చేయడం, వాటికి రూపురేఖలుదిద్ది, దేవాలయ ఇనస్పెక్టర్లుపై అధికారులకు రిపోర్టులు పంపడం, వాటిని ఆధారం చేసుకుని వారు శాశ్వతంగా రాజీలు ఏర్పాటు చేయడం జరుగుతున్నది. గ్రామోద్యోగుల ఫలసాయపు అంచనాలు ప్రతి సంవత్సరం మారుతూ ఉంటాయి. ఇందువలన సదరు భూముల ఆదాయము ఉన్నదానికి కొన్ని రెట్లు అధికముగా కాగితాలమీద కనుపించుచున్నది. ఆ ప్రకారం జరిగే రాజీలలో అర్చకుని భాగ నిష్పత్తి (భూమి) తగ్గిపోవున్నది. ఇది కేవలం అన్యాయం.

అర్చకుల ఆధీనంలోగల భూములపై ఆదాయాన్ని నిర్ణయించడంలో ముందు పై అధికారులుల భూములను ప్రత్యక్షంగా చూడాలి. గత 4, 5 సంవత్సరాల "కవుళ్లను" పరిశీలించాలి. రైతులనుండి లిఖితపూర్వకములైన వాజ్మూలములు తీసుకోవాలి. వాటికి తోడుగా 1366 వ ఫసలీనుండి సదరు భూముల ఆదాయంపై విధించబడుచున్న కంట్రిబ్యూషనును కూడ లేకు తీసుకొని సదరు భూముల ఆదాయాన్ని అంచనా వేయాలి. గ్రామోద్యోగుల అంకెలను తీసుకొని అదే వాస్తవమైన ఆదాయంగా నిర్ణయించి దానిని అర్చకులపై రుద్దుటకు దేవాదాయశాఖవారు పూనుకోవడం చాలా అన్యాయం. పైగా అర్చకుల వాదనను వినుటకు కూడా బాధ్యతగల అధికారులు ప్రయత్నించవలేకపోవడం చాలా విచారకరము. తమ ప్రతిపాదనలను అంగీకరించకపోతే, సదరు భూముల మొత్తం లాగి వేయబడుతాయనే బెదరింపులు కూడ వినబడుచున్నవి.

కాబట్టి ఈ అన్యాయాన్ని అరికట్టుటకై దేవాలయ భూముల ఆదాయముయొక్క నిర్ణయం — పైన సూచించిన న్యాయమైన విధానాన్ని అనుసరించుటకు దేవాదాయశాఖ, తన శాఖా నిర్వాహకులకు నిర్దుష్టమైన సూచనలు చెయాలని కోరుచున్నాను. దేవ కార్యాలయాలలో నిత్యమూ శ్రమించే అర్చకుల క్షేమమునకు చేయబడిన సదరు రాజీ ఉత్తరువుయొక్క లక్ష్యమును సఫలం చేయించి, తద్వారా అర్చకులకు న్యాయం కలుగజేయాలని కూడ ప్రార్థించుచున్నాను.

—ఒక అర్చకుడు (నిడుబ్రోలు.)

* * *

పడితరానికి శాశ్వత నిర్ణయం

అయ్యా!

ప్రభుత్వమువారి జి. వో. ప్రకారము అర్చకులు రాజీపడడం జరిగినా, గత నాల్గు సంవత్సరాలనుండి "పడితరాన్ని" గూర్చి ఒక శాశ్వతమైన నిర్ణయం జరగనందున అర్చకులు అనేక కష్ట నష్టములను ఎదుర్కొనవలసి వచ్చుచున్నది. కాన పడితరానికి గాను 1/3 వంతు భూమిరూపంగా యివ్వవలసినదిగాను, ప్రభుత్వం వారికి అర్చకులు చెల్లించవలసిన కంట్రిబ్యూషన్ నోటీసును ట్రస్టీలకు గాక, అర్చకులకు ప్రత్యేకంగా పంపవలయునని ఆంధ్ర ప్రభుత్వమును కోరుతున్నాము.

—టి. రామాచార్యులు,
(గుంటూరుజిల్లా అర్చక మహాజనసంఘ కార్యదర్శి.)

* * *

సర్వీసు భూములు

అయ్యా!

దేవాదాయ శాసన ఫలితముగా, ఎందరు మెంటు బోర్డు ఏర్పడి ట్రస్టీ పదవులు నిర్మించి, దాతల సంకల్పములు, దేవాలయ సర్వీసులు, శాస్త్ర మర్యాదలు, ఆచారములు, భుక్తములు గమనింపక అర్చక భూములను ముక్కలు ముక్కలుచేసి, ట్రస్టీలవద్దమొనరించి, లక్షలాది ద్రవ్యము స్వేచ్ఛగా వినియోగ మొనరింపబడుట సర్వజనాత్మకేదయమే. గవర్నమెంటుశాఖగా దీనిని అంగీకరించుటచే దాతలు, భక్తులు మన్నవనుమ వహింపక తప్పలేదు. దేశములో ఈ దేవాలయ సమస్య వాదోపవాదములలో విలయ తాండవ మొనరించుచున్నది. గావున పై కమిటీవారు తమ పర్యటన కార్యక్రమములో హిందూ మత సాంప్రదాయములు, న్యాయముగా పరిశీలించి, ఈ సర్వీసు భూములను మార్చుచేయుక యథాతథముగా నిరిపి, శేరీ శిస్తులతోపాటు మరికొంత ద్రవ్యమును చెల్లించులాగున నిర్ణయించి ఆ పెచ్చు సొమ్ము ప్రజలవర మొనరించినచో, హిందూమతోద్ధరణమునకై తగు ఉపన్యాసములు, బీదసాదలకు సాహాయ్యము విద్యాభివృద్ధి, దేవాలయ మరమ్మత్తులు భోగములు మొదలగు నవి సక్రమముగా జరిగించవచ్చునని ఈ మార్గమే దేశ సౌభాగ్యమునకు, ధర్మ సంరక్షణకు ప్రధానము కాగలదని విన్నవించుచున్నాను.

—సి. సుభాష్‌చంద్రబోస్, (చిలమూరు.)

* * *

తిరుపతి దేవస్థానం సిబ్బంది వసతులు

అయ్యా!

యాత్రికులకు ఇతోధిక సౌకర్యముల ఏర్పాటు గురించి తిరుపతి దేవస్థానము బోర్డు నూతన అధ్యక్షులుప్రకటించిన వాగ్దానములు శ్లాఘనీయము. పై దేవస్థాన నిర్వాహక సంస్థలు విస్తృతములై సర్వతోముఖములై పర్విల్లుచున్నవి. కార్యవర్గము అసంఖ్యాకము. వీరికి తగు గృహవసతి లేదు. సత్రములందు, దేవళములందు పని చేయువూడ్చువనివారు, పారిశుద్ధ్యపు పనివారికి సరియగు యిండ్లు లేవు. నేడు తిరుపతి పట్టణము పలు విద్యాసంస్థలకు, ప్రభుత్వ కచేరీలకు స్థానమైనందున సిబ్బందికి అందుబాటులో సామాన్య వసతిగల ఇండ్లు దొరుకుట దుర్లభమైనది. అద్దెలు విపరీతముగ నున్నవి. మధ్యతరగతి కుటుంబముల స్థితి దుర్భరముగ నున్నది. ఉన్నతోద్యోగులు, మోటారు కార్మికులు మాత్రము చక్కని దేవస్థానము క్వార్టర్సులందు నివసించుచున్నారు.

దేవస్థానము బోర్డు నూతన అధ్యక్షులైన తక్షణము దేవస్థానమునందరి కార్యనిర్వాహకవర్గము సిబ్బందికి గృహవసతి కల్పించుట వారి ప్రథమ కర్తవ్యముగ భావించి మమ్ములను యీ నిస్సహాయస్థితినుండి రక్షింపవలసినదిగా కోరుచూ, వారిలో యీ సద్సంకల్పము పుట్టించి వారి ఔదార్యము చిరస్మరణీయము చేయవలసినదిగ ఏడుకొండల ప్రభువునకు మ్రొక్కుచున్నాను.

—ఒక బాధితుడు, (తిరుపతి.)

* * *

పొగాకు క్యూరింగుకు బొగ్గు సరఫరా

అయ్యా!

"పొగాకును క్యూరు చేయుటకు ఈజీజనుకు కావలసిన బొగ్గు సప్లయి పరిస్థితి ఏమైనా బాగుపడినదేమానీ, బొగ్గు కొరత వలన కర్చు ఖరీదు కూడా విపరీతంగా పెరిగిపోతున్నదని రైతులు అంటోన వ్యక్తపరుస్తున్నారు. నవంబరువరకు బొగ్గు సప్లయి విపరీతంగా తగ్గిపోయినందున ఆ నెలాఖరులో చేసు వుంటోనందింతో కలిసి ఢిల్లీలో సంప్రదించు, ఉద్యోగులు కలుగకొని చర్చలు సాగించినిమి. రక్షణశాఖ డిప్యూటీ రక్షణ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు ఈ సందర్భంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, చేసిన కృషి ఫలితంగా డిసెంబరునుండి మార్చివరకు నెలకు 31 వేల టన్నులు సప్లయి చేయుటకు నిర్ణయం జరిగింది. సింగరేణి బొగ్గు 20 వేలు, మధ్యప్రదేశ్‌నుండి 11 వేల మొత్తం 31 వేల టన్నులు ప్రతి నెలాఖరుకు వ్యాగన్లు ఎగుమతి జరగాలని అధికారులందరు భరోసాయిచ్చిన ఉత్తర్వులు సంపబడినవి. డిసెంబరునెలలో 30 వేల టన్నులయినా బొగ్గును పంపిణీలు [illegible] జరుగుచున్నవి. ఈ విషయంలో [illegible] రాష్ట్రపతి [illegible] కంట్రోలులో [illegible] బొగ్గు [illegible] [illegible] లాంటివి [illegible]."

— [illegible] (ఎం. పి. సి.),
(అఖిలభారత [illegible] సంఘం సభ్యుడు) (గుంటూరు.)

సత్యాగ్రహోద్యమానికి సింహళతమిళులనిర్ణయం

తమిళులు అధికంగాఉన్న ప్రాంతాల్లో సింహళభాష ప్రవేశానికి నిరసన

కొలంబో, జనవరి 9: లంకలో సింహళభాషను అధికారభాషగా ప్రవేశపెట్టడంతో, తమిళులు అధికంగావుండే వుత్తర, తూర్పు ప్రాంతాలలో అలజడి రేగింది. ఫెడరల్ పార్టీ, ఆ ప్రాంతాలలో సింహళ ప్రవేశానికి అసమ్మతి తెలుపుతూ అహింసాయుత చర్యలు తీసుకోవటానికి నేడు నిశ్చయించింది.

ఫెడరల్ పార్టీ తన నిశ్చయానికి కారణాలు తెలిపింది, తమిళులు అధికంగా వున్న వుత్తర, తూర్పు ప్రదేశాల, ప్రభుత్వోద్యోగులలోనూ, కోర్టులలోనూ సింహళభాషను అధికారభాష చేశారు.

తమిళులు, తదితర భాషా ప్రజల భాషాహక్కులను నిర్లక్ష్యంచేసి, సింహళదేశమంతటా ఈ చర్యను ప్రవేశపెట్టారు.

తమిళభాషలో బోధన చేస్తున్న పాఠశాలలో సింహళభాషలో విద్యాబోధం ప్రవేశపెట్టబడింది.

సింహళ ప్రభుత్వ చర్యలు దేశంలోని తమిళులందరినీ తీవ్ర కష్ట నష్టాలకు గురిచేస్తున్నది.

ఫెడరల్ పార్టీ ఇందుకు నిరసనగా ఆ ప్రాంతాలలో కిటెటింగ్ చేస్తుంది.

ఈ న్యాయవిరుద్ధమైన చర్యకు కారణభూతులైన అధికారులకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణ వుద్యమం లేవదీస్తారు.

పాఠశాలల్లో సింహళభాషను ప్రవేశపెట్టకుండా వుండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటారు.

తేదీ నిర్ణయం ఇంకా కాలేదు.

లంకను, సింహళ బౌద్ధమతరాజ్యంగా చేయటం ప్రభుత్వోద్దేశం. ఇందుకుగాను, ప్రజల జాతిమత భాషా హక్కులకు తీవ్రాఘాతం కలుగజేసేతీరు నిరంకుశత్వాన్ని చాటుకుంటున్నారు. తమిళులు వారిహక్కులను రక్షించుకోవడానికి అహింసాయుత చర్యలకు పూనుకోవల్సి వుందని ఫెడరల్ పార్టీ తన స్టేటుమెంటులో చెప్పింది.

ఇండోనీషియా రక్షణమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 7: ఇండోనీషియా రక్షణమంత్రి, సైనికదళాధిపతి, జనరల్ ఎ. హెచ్. నాసుటియన్ నేటి ఉదయం న్యూఢిల్లీ వచ్చారు. వారుభారతదే

మద్రాస్-హౌరా, మద్రాస్-బొంబాయి సెక్షన్లలో రైళ్లవేగం హెచ్చింపు

ఈ నెల 15 నుండి కొత్త వేళల అమలు

విజయవాడ, జనవరి 10: మద్రాసు-హౌరా, మద్రాసు-బొంబాయి సెక్షన్లలో కొన్ని ముఖ్యమయిన ఎక్స్‌ప్రెస్ మెయిల్ రైళ్లు బండ్ల వేగాన్ని ఈ నెల 15 నుండి పెంచుటకు ప్రతిపాదించబడినదని నేటిరాత్రి ఇక్కడ అధికారపూర్వకంగా తెలియజేయబడినది.

మద్రాస్-హౌరా మెయిల్ సెంట్రల్ స్టేషన్‌నుండి సాయంత్రము 8-15 గంటలకుమారుగా 8-50 గంటలకు బయలుదేరుతుంది. తిరిగి తిరుగు విజయవాడ-మద్రాసుమధ్య నడచే కాలంలో 50 నిముషాలకాలం మిగులుతున్నది. జి. టి. ఎక్స్‌ప్రెస్ ఉదయం 10-45 గంటలకు మారుగా మధ్యాహ్నము 12 గంటలకు మద్రాసునుండి బయలుదేరుతుంది. ఇందువల్ల విజయవాడ - మద్రాసులమధ్య ప్రయాణంలో 75 నిముషాలకాలం కలసి వస్తుంది. తిరుగు జి. టి. ఎక్స్‌ప్రెస్ విజయవాడనుండి ఉదయం 6-15 గంటలకు బయలుదేరి సాయంత్రం 2-50 గంటలకు మద్రాసు చేరుతుంటుంది. ఇందువల్ల 60 నిముషాలకాలము కలసివస్తుంది.

అదేవిధంగా ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్, బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లు మద్రాసునుండి క్రమంగా మధ్యాహ్నము 12-45, ఉదయం 9 గంటలకు బయలుదేరుతవి. ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ రాత్రి 11-05 గంటలకు విజయవాడ చేరుతుంది. తిరుగు జనతా ఎక్స్‌ప్రెస్ తెల్లవారుజామున 8-55 గంటలకు విజయవాడనుండి బయలుదేరి, మధ్యాహ్నము 1-50 గంటలకు మద్రాసు చేరుతుంది. బొంబాయి ఎక్స్‌ప్రెస్ ఉదయం 7-30 గంటలకు రూరుగా ఉదయం 9 గంటలకు మద్రాసునుండి బయలుదేరుతుంది.

శ్రీపాద, మత్తా మృతికి సంతాపం

చెన్నపురి ఆంధ్రమహాసభ అధ్వర్యాన సభ

మద్రాస్, జనవరి 8: ఆంధ్రాస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి మద్రాస్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి డబ్ల్యు. ఎస్. కృష్ణస్వామి నాయుడు, శ్రీ రామస్వామి మొదలియారు, శ్రీ వెంకట శేషయ్య, ప్రభృతులు స్వర్గీయ సుబ్బారావు న్యాయశాస్త్ర కోవిదత్వం, దీనజన సేవాసక్తి గురించి ప్రసంగించారు.

శ్రీయుతులు అఖండం సీతారామశాస్త్రి, వేదము వెంకటరాయ శాస్త్రి, కొన్నలగడ్డ సత్యనారాయణ మూర్తి, నిడుదవోలు వెంకటరావు ప్రభృతులు స్వర్గీయ కృష్ణమూర్తి శాస్త్రి పాండిత్య, ప్రజ్ఞా ప్రాభవాల గురించి ప్రసంగించారు.

పిమ్మట అధ్యక్షుడు శ్రీ పోమయాజులు ఈ దినపు తీర్మానాన్ని ప్రతిపాదించారు.

"ప్రఖ్యాత న్యాయమూర్తులును, ప్రసిద్ధ సంఘ సంస్కర్తలును, పూర్వ పురుషులును అగు మత్తా వెంకటసుబ్బారావు గారును, ఆంధ్రాస్థానకవి కవిసార్వభౌమ, కళాప్రపూర్ణ, మహామహోపాధ్యాయ. ఆంధ్రవ్యాస బిగుదాంకితులు, శతాధిక గ్రంథకర్తలును అగు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రులు వారును దివంగతులైనందుకు చెన్నపురి ఆంధ్రమహాసభవారు తమ గాఢవిచారమును ప్రకటించుచున్నారు."

సభికులంతా మౌనంగా నిలబడి స్వర్గీయులకు శ్రద్ధాంజలి సమర్పించారు. శ్రీ సి. టి. పి. రామానుజదాసు కృతజ్ఞతావచనాలతో సభ సమాప్తమైంది.

రాజోలు తాలూకా కాంగ్రెస్ కార్యవర్గం

రాజోలు, జనవరి 9: రాజోలు తాలూకా కాంగ్రెస్ సంఘానికి నైనాల గణేశ్వరరావు అధ్యక్షులుగానూ, శ్రీయుతులు అల్లూరి వీరహ వెంకట సూర్య వెంకటలక్ష్మి నరసింహరాజు, పెచ్చెట్టి సూర్యనారాయణ ఉపాధ్యక్షులుగానూ, మండెల విశ్వనాథం ప్రధాన కార్యదర్శిగానూ, బిక్కిన గోపాలకృష్ణారావు సహాయ కార్యదర్శిగానూ, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీయుతులు మంగిన వేణుగోపాలం, బోళ్ల సత్యనారాయణ, పెలివెల వెంకటాచలం, ఉండ్రు గోపాలరావు, మామిడిసెట్టి వెంకన్న, శ్రీమతి బిక్కిన సుబ్బాయమ్మ, జాన ఉమామహేశ్వరరావు, ఎస్. ఎం. ఎం. ఆలీబేగ్, యెనుమల బాపిరాజు, కమ్మూరు సత్యనారాయణ రాజులను కార్యనిర్వాహక సభ్యులుగా అధ్యక్షులు నియమించుకున్నారు. ప్రతీ సమావేశానికీ శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, నున్న వారాయణరావు, పులవర్తి వెంకన్న, అనుమూరి వెంకన్న, పైడిపర్తి వెంకట్రామదాసు, పెమ్మెత్త పద్మరాజు, రుద్రరాజు లక్ష్మీనరసింహరాజు, బళ్ల సుబ్బారావు, పాతురాజు కొండలరావు, డొక్కా గోపాలంలను ప్రత్యేకాహ్వానితులుగా నిర్ణయించారు. (స్వ. వి.)

హైదరాబాద్ వార్తలు

హైదరాబాద్, జనవరి 8: పశ్చిమగోదావరిజిల్లా పర్యటన ముగించుకొని అఖిలభారతీ స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా శ్రీ గోకులదాస్ గారితోకలిసి జనవరి 16 వ తేదీన హైదరాబాద్ వస్తారు. జనవరి 15 వ తేదీనుండి 19 వ తేదీవరకు శ్రీ రంగా నల్లగొండజిల్లాలో పర్యటిస్తారు.

జనవరి 19 వ తేదీ నుండి మూడు రోజుల పాటు నిజామాబాదులో స్వతంత్రపార్టీ కార్యకర్తలకు ఒక రాజకీయ పాఠశాల నిర్వహింపబడుతుంది. రాష్ట్రశాసనసభ స్వతంత్రపార్టీ ఉపనాయకులు శ్రీ పి. రాజగోపాల్ నాయుడు ఎం. ఎల్. ఎ. ఈ పాఠశాలకు ప్రధానాచార్యుడుగా వ్యవహరిస్తారు. ప్రస్తుత రాజకీయాలపైన, ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులపైనాఆచార్యరంగా ప్రభృతి నాయకులు ఉపన్యసిస్తారు.

సుబాతినగర్‌లో ఇటీవల జరిగిన స్వతంత్రపార్టీ కార్యకర్తల సభలో శ్రీ వడ్డి సుబ్బయ్య అధ్యక్షులు గానూ శ్రీ సి. అప్పలస్వామి కార్యదర్శిగానూ, ఒక తాత్కాలిక సంఘం ఎన్నుకోబడింది. మరొక ఆరుగురిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

* * *

హైదరాబాద్, జనవరి 8: 1961—62 బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంచెలవారీ ఆస్తిపన్ను విధానం ఎడల వయుక్త పౌర సంఘం హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (ప్రతిపక్షాలలో ఒకటి) తన హర్షాన్ని వెల్లడించింది. స్వంతదారులచే ఆక్రమింపబడిఉన్న భవనాలను మాత్రం ఈ పన్నునుండి మినహాయించాలని కోరింది.

బడ్జెట్ ప్రతిపాదనలు పరిశీలించటానికి శ్రీ జ హేందర్ అఫసర్ గృహంలో సమావేశమైన ఈ సంఘం నగరంలో డ్రైనేజి సౌకర్యాలులేని ప్రాంతాల

పాక్ న్యాయశాఖ కార్యదర్శికి శిక్ష

కోర్టు ధిక్కారణ నేరంక్రింద హైకోర్టు డిక్రీ

రావల్పిండి, జనవరి 9: పాక్ ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి సర్ ఎడ్వర్డ్ నెల్సన్ కోర్టును ధిక్కరించారనే ఆరోపణను పశ్చిమ పాకిస్తాన్ హైకోర్టు నేడు నిర్ధారించి, శ్రీ ఎడ్వర్డ్‌కు రు 2 వేల జుర్మానా, లేక 1 నెల సాధారణ జైలు శిక్షను విధించింది.

కాని హైకోర్టు తీర్పు యిచ్చినకోర్టు నిముషాల్లోనే 1898 క్రి. ప్రొ. కోడ్‌లోని 401 సెక్షన్‌క్రింద తనకున్న అధికారాన్ని పురస్కరించుకొని పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్, ఎడ్వర్డ్‌కు విధించిన శిక్ష అమలును నిలుపుదల చేస్తూ ఉత్తర్వు జారీచేశారు.

రిట్ పిటిషన్లపై హైకోర్టుకు గల అధికారాలపై గతి సంవత్సరారంభంలో రావల్పిండిలో పాక్ ప్రభుత్వ సెక్రటరీ ఆఫీసర్లతో మాట్లాడటాన్ని ఆధారంగా తీసుకొని ఎడ్వర్డ్ పై కోర్టు ధిక్కరణను ఆరోపించారు.

జనవరి 30: కుష్ఠు వ్యాధి నిరోధక దినం

రాష్ట్రాలకు కార్మికశాఖ లేఖ: 'మహాత్మునికి ప్రియమైన పని'

న్యూఢిల్లీ, జనవరి 8: మహాత్మా గాంధీ నిర్యాణ దినమైన జనవరి 30 తేదీ కుష్ఠువ్యాధి నిరోధక దినంగా పాటించాలని కేంద్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది.

కుష్ఠునిరోధక కార్యక్రమం మహాత్మునికి ప్రియమైనదనీ, జాతీయారోగ్యానికి సంబంధించిన ఈ ప్రత్యేక అంశం పట్ల మహాత్ముడు గొప్ప శ్రద్ధాసక్తులు ప్రదర్శించివున్నారనీ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రులకు పంపిన లేఖలో కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ పి. కె. కార్మార్కర్ వివరించారు.

'కుష్ఠువ్యాధి పీడితుడైన తన శిష్యునికి ఒకనికి ఆయన స్వయంగా పరిచర్య చేసి ఉన్న సంగతి మీ అందరికీ విదితే మే పని గూడా శ్రీ కర్మార్కర్ ఈ లేఖలో పేర్కొన్నారు.

కుష్ఠువ్యాధి ఎట్లా ఏప్పడేదీ, దానిని నిరోధించటానికి ప్రజలు, ప్రభుత్వము ఎలాంటి చర్యలు తీసుకుంటున్నదీ బోధించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటుచేయవలసినదిగా ఆయనసూచించారు

తృతీయ ప్రణాళిక:

కేంద్రంతో ప్రపంచ బ్యాంకు తిరిగి చర్చలు

మార్చి 22 కు నివేదిక సిద్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జనవరి 9: ప్రపంచబ్యాంకు దక్షిణ ఆసియా విభాగం డైరెక్టరు శ్రీ రూసిన్స్కి వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్ళేముందు బ్యాంకు ప్రతినిధులు భారత ప్రభుత్వంతో మరొక విడత సంభాషణలు సాగించగలరని తెలుస్తున్నది.

శ్రీ రూసిన్స్కి సహోద్యోగి శ్రీ మాసన్ ఇక్కడే వుంటారు. ఈ యన, మరి ఏడుగురు సాంకేతిక ప్రవీణులు తృతీయ ప్రణాళికలోని అనేక పథకాలను పరిశీలిస్తారు.

డిపెనే, శ్రీ బెర్టెన్ రోడ్డురవాణా విషయాల నిపుణులు. శ్రీ మార్షల్ విద్యుచ్ఛక్తి ప్రవీణుడు. శ్రీ వాన్ హాలెన్ రేవులకు సంబంధించిన వేత్త. శ్రీ గోయెస్ వల్ల ఇరిగేషన్ విషయాల ప్రవీణుడు. శ్రీ మాసన్‌కు శ్రీ రిట్ చేదోడు వాదోడుగా వుంటారు.

లండన్‌లో మార్చి 22, 23 తేదీలలో భారత్‌కు సహాయం చెయ్యగలపాశ్చాత్య రాజ్యాల సమావేశం జరిగేనాటికి ప్రపంచ బ్యాంకు నివేదిక సిద్ధంకాగలదనుకొంటున్నారు.

అభివృద్ధి సహాయమండలి (డెవలప్‌మెంట్ అసిస్టెన్స్ గ్రూప్) సమావేశం మార్చి 29 నుంచి లండన్‌లో జరుగనున్నందున పై సమావేశంకూడా లండన్‌లో జరిపేందుకు కొత్తగా నిర్ణయించారు.

ప్రపంచ బ్యాంకుప్రాంతీయ ప్రతినిధి శ్రీ హారీకుర్రాన్ మార్చి 22, 23 సమావేశాలలో పాల్గొని ఆ తర్వాత వాషింగ్టన్ వెడతారు.

ప్రపంచబ్యాంకి ప్రతినిధులిద్దరూ శ్రీ కెన్నెడీ, శ్రీ గ్విన్నెస్ జనవరి 12 న యిక్కడకు వస్తున్నారు. సింధునదీ జల వినియోగ ఒప్పందంపై సంతకం చెయ్యడంకోసం వస్తున్నారు.

సింధుజలాల పంపిణీకై జరిగిన చర్చలలో శ్రీ గ్విన్నెస్ ప్రముఖ పాత్ర వహించివున్న విషయం పాఠకులకు విదితమే.

బ్రిటిష్ ప్రభుత్వంలో విదేశ ఆర్థిక శాఖ అధినేత శ్రీ డెన్నిస్ రిచర్డ్ కూడా త్వరలో భారత్ రానున్నారు. పాశ్చాత్యరాజ్యాల సహాయమండలిలో ఆయన బ్రిటిష్ ప్రతినిధిగా వుంటున్నారు:

శ్రీకాకుళంలో ధరల పెరుగుదల

ప్రజల ఆందోళన

శ్రీకాకుళం, జనవరి 9: స్థానిక కాఫీహోటలు యజమానుల సంఘం భోజనానికి, ఫలహారాలకు, ద్రవపదార్థాలకు ధరలు నూటికి 25 నుంచి 50 వరకు హెచ్చించాగా. కిల్లీదుకాణాల సంఘంవారు కొన్ని వారాలకిందట కిల్లీల ధర పెంచారు. ఈ సంక్రాంతి నుంచి పాలు ధర శేరు పన్నెండు అణాల నుంచి రూపాయికి పెంచనున్నారు. ఇండ్లు అద్దెలు కూడా హెచ్చుగా వున్నాయి. ఇలా అకారణంగా అన్ని వస్తువుల ధరలు పెరిగిపోవడంతో బీద, మధ్యతరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. (స్వ. వి)

తృతీయ ప్రణాళికలో గ్రామాలకు విద్యుచ్ఛక్తి

లాల్ బహదూర్ శాస్త్రి ఉద్ఘాటన

మంగళూరు, జనవరి 9: గ్రామీణ ప్రాంతాలలోని పరిశ్రమలను అభివృద్ధి పరచేందుకు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయటం అవసరమని కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడిక్కడ నొక్కి వక్కాణించారు. మూడవ ప్రణాళికలో గ్రామాలకు సమృద్ధిగా విద్యుత్ సరఫరా చేయటం అత్యావశ్యకమనిఅన్నారు.

మంగళూరుకు 4 మైళ్ళ దూరంలోని "నేత్రవతి" నదిపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపనచేసిన సందర్భంలో ఉపన్యసిస్తూ శ్రీ శాస్త్రి పైవిధంగా పేర్కొన్నారు.

వంతెన నిర్మాణానికి రు 45 లక్షల ఖర్చు అంచనా వేశారు. ½ మైలు పొడవు వుంటుంది.

హోటల్ సిబ్బంది కనీస వేతనాల సంఘం

హైదరాబాద్, జనవరి 8: హోటలు పనివారల కనీసవేతనాలు నిర్ణయించే సందర్భంలో నియమించిన సంఘంలోకి ఆంధ్రప్రదేశ్ హోటల్ కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. ఎల్. మహేంద్రనూ, విశాఖపట్నం హోటల్ కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ మువ్వాళ్ళయ్యనాయుడును కార్మికుల ప్రతినిధులుగా తీసుకున్నారు. సికందరాబాద్ హోటల్ పనివారల సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ బి. సుందరరావు, శ్రీ పి. జి. ఎస్. మణి (కడప) లను యజమానుల ప్రతినిధులుగా నియమించారు.

లావోస్‌కు రష్యా ఆయుధాలు:

వెంటనే నిలపకపోతే దక్షిణవియత్నాంకు ముప్పు

త్రైరాజ్య సంఘానికి నిరసన ప్రకటన

సైగాన్, దక్షిణ వియత్నాం, జనవరి 9: లావోస్‌లో వామపక్షదళాలకు సోవియట్ యూనియన్ విమానాలలో ఆయుధాలను చేరవెయ్యడం పట్ల దక్షిణ వియత్నాం ప్రభుత్వం వియత్నాంలోని త్రైరాజ్య తనిఖీ సంఘానికి నేడు నిరసన తెల్పింది.

విశ్వత్ నామ్ వార్తాసంస్థ పెవిలియన్ని వెల్లడిచేస్తూ లావోస్‌లో శాంతిభద్రతలకు వెంటనే చర్య తీసుకొనవలసిందని, లావోస్ నుంచి కమ్యూనిస్టు దళాలను, యుద్ధ సామగ్రిని తిరలించివేయవలసిందని కూడా దక్షిణ వియత్ నామ్ ప్రభుత్వం కోరినట్లు వెల్లడించింది.

"లావోస్‌కు కమ్యూనిస్టు రాజ్యాల నుంచి యుద్ధసామగ్రి, సైనికి సిబ్బంది పెద్దపెట్టున చేరుతున్నట్లయితే వియత్ నామ్‌కు ప్రమాదం నానాటికి హెచ్చుతుందని త్రైరాజ్య సంఘం గుర్తించడం మంచిది— అనికూడా సైగాన్ విశేద పరచింది.

లావోస్‌లో సోవియెట్, ఉత్తర వియత్ నామ్‌ల చర్యలు 1954 జెనీవా ఒప్పందానికి తీవ్రవిఘాతం కలిగించినవి. ఇప్పుడైనా తమ చర్య తీసుకొనకపోతే దక్షిణ వియత్ నామ్‌పై కూడా దుష్ప్రభావాలు సాగించబడగలనే భీతిని సైగాన్ ప్రకటించింది.

రవాణా నిలిపివేత?

బ్యాంగ్ కాక్, జనవరి 10: లావోస్ విప్లవకారులకు ఆయుధాలు, సైనిక సామగ్రి సప్లయి చెయ్యడం రష్యా నిలిపివేసినట్లు కన్పిస్తున్నదని ఒక రాజకీయవర్గంద్వారా నిన్న నిక్కడ తెలియవచ్చింది.

లావోస్‌లో అంతర్జాతీయ పరిశీలన సంఘం తిరిగి పనిచేసేటట్లు చెయ్యాలని అమెరికాపై ఒత్తిడి అధికంగా నేపథ్యమే రష్యావైఖరిలో మార్పునకు కారణమంటున్నారు.

లావోస్ సైనిక దుస్తులలో అమెరికన్లు

లువాంగ్ ప్రబాంగ్‌లో సైన్య సమీకరణపై ఆరోపణ

హానోయ్, జనవరి 10: "తాయ్‌లాండ్ నుండి రెండు సైనిక పటాలాలు, దక్షిణ వియత్నాం నుండి ఒక శిక్షణ దళం, కోయింగ్ టాంగ్ నుండి వచ్చిన ఒక సైనిక దళము లావోస్‌లో ఆక్రమణను కొనసాగించేందుకు లువాంగ్ ప్రబాంగ్ లో సమీకరించి బడినవి" అని పాథెట్ లావో రేడియో నిన్న ఆరోపించింది.

"ఈ సైన్యాలు అమెరికా సైనికాధికారుల క్రింద వున్నవి. సైనికులు లావోస్ సైనిక దుస్తులు ధరించారు. లావోస్‌లో ఆక్రమణ కొనసాగితే లావోస్ స్వాతంత్ర్య సార్వభౌమత్వాల రక్షించుటనే దుకు లావోస్ ప్రభుత్వము, ప్రజలు తగు చర్య తీసుకుంటారు"అనికూడాపాథెట్ లావోరేడియో పేర్కొన్నది.

చౌ ఉనూల ఆందోళన

రంగూన్, జనవరి 9: బర్మాప్రధాని ఉనూ, సైన్యాధాని శ్రీ చా-ఎన్-లై నేడిక్కడ సంయుక్తంగా ఒక ప్రకటనచేస్తూ లావోస్‌లో తీవ్రతీవ్రమైన పరిస్థితి ఏర్పడివంగుకు ఆందోళన వ్యక్తపరిచినారు. లావోస్‌లో ప్రస్తుతపరిస్థితి ప్రపంచ శాంతిభద్రతలకు ప్రమాదభరితమని హెచ్చరించారుకూడా.

లావోస్ అఖండత్వం, స్వాతంత్ర్యం, ఐక్యత తిప్పకోవాడాలని, విదేశాల జోక్యం కాని, ఒత్తిడికాని లేకుండా లావోస్ ప్రజలు తమ దేశసమస్యలు పరిష్కరించుకొనేందుకు అవకాశం ఉండాలనికూడా ఉభయప్రధాన మంత్రులు నొక్కివక్కాణించారు.

నాగ ప్రాంత ప్రజాసభ ఎన్నికల సమాప్తి

షిల్లాంగ్, జనవరి 9: అంగమిజాతి నాగ ప్రజలు నేడు కోహిమాలో సమావేశమై సంప్రతింపుల సభకు ఎన్నికలు జరపవలసిన ఆఖరి 4 గురు ప్రతినిధులను ఎన్నుకున్నారని నేడిక్కడ అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

సంపూర్ణ నాగరాష్ట్ర అవతరణకు నాందిగా నాగ ప్రాంతానికి ఏర్పాటు చేయ ప్రతిపాదించిన రాజకీయ వ్యవస్థక్రింద పై సంప్రతింపుల సభను ఏర్పాటు చేయాల్సి వుంది.

అంగమిజాతి నాగులప్రతినిధుల ఎన్నికతో సంప్రతింపుల సభ సభ్యులందరి ఎన్నిక పూర్తి అయింది. 16 జాతుల నాగప్రజలు తమతమ ప్రతినిధుల ఎన్నుకున్నారు.

సెలవునందున్న అస్సాం గవర్నర్, జనరల్ శ్రీ వగేష్ ఈ నెల 12 వ తేదీన తిరిగి పదవిలో చేరగనే సంప్రతింపుల సభ ప్రారంభోత్సవ దిన నిర్ణయం జరుగవచ్చు.

29 వేల అంగమి జాతి నాగులలో 570 మంది ప్రతినిధులు కోహిమాలో నేడు జరిగిన సమావేశానికి హాజరయ్యారు. శ్రీయుతులు జ సోకీ, (నాగప్రజల మహాసభ కార్యదర్శి), టి. అంగమి, యన్. అంగమి, కెహోలీ ప్రతినిధులుగా ఎన్నికైనారు.

సంక్షిప్త వార్తలు

హైదరాబాద్, జనవరి 6: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టాగూర్ శత జయంత్యుత్సవాల నిర్వహణకు ఇటీవల నియమించిన ప్రత్యేకోద్యోగి శ్రీ ఆచంట జానకిరాం హైదరాబాదులో ఈవేళ చార్జి పుచ్చుకొన్నారు.

ఆయన గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలలో టాగూరు శత జయంత్యుత్సవాల నిర్వహణకు వెడుతున్నారు. జనవరి 9 వ తారీఖున ప్రారంభమయ్యే ఈ పర్యటనలో ఆయన జిల్లా ఉన్నతోద్యోగులను, సాహిత్య విద్యాసంస్థల ఉన్నతాధికారులను కలుసుకొంటారు. పిల్లల సమావేశాలలో పాల్గొంటారు. వారికార్యక్రమాలలో సహాయపడతారు.

* * *

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ విద్యుచ్ఛక్తి సరఫరా సలహా సంఘ పదవీ కాలాన్ని 1961 నుంచి 3 నెలలు పెంచామని గవర్నర్ తెలియజేశారు.

ఇదివరలో ఈ సంఘం పదవీ కాలాన్ని డిసెంబరు 1, 1960 నుంచి ఒక నెలమాత్రం పెంచారు.

* * *

1961 వ సంవత్సరంలో ఇతర వెనుకబడినజాతుల జనాభాలెక్కలు తీసుకొనరాదనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఇతర విషయాలతోసహా కార్యవర్గం చర్చిస్తుంది.

అన్నిజిల్లాల అధ్యక్షుల కార్యదర్శులనూ సభకు రావలసిందని రాష్ట్రవెనుకబడినజాతుల సంఘ అధ్యక్షుడు శ్రీ జి. లచ్చన్న కోరుతున్నారు.

* * *

జనవరి 17 వ తేదీ రాత్రి 'కవాలీ' కార్యక్రమంతో ఈసంస్థ ప్రారంభోత్సవం జరుగుతుంది.

జనవరి 14 వ తేదీ రాత్రి 8-30 గంటలకు సైగల్ స్మారకదినం సంగీత కార్యక్రమాలు గాంధీభవన్ (ప్రకాశంహాలు) లో ప్రారంభమౌతాయి.

ప్రఖ్యాత గాయకుడు స్వర్గీయ సైగల్ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

విశ్వ విద్యాలయాల్లో 'గాంధి భవనాలు'

హుబ్లీ, జనవరి 9:

గాంధి సిద్ధాంతాలను ప్రచారం చేసేందుకు భారత్ లోని 41 విశ్వ విద్యాలయాల్లోనూ 'గాంధి భవనాలు' ఏర్పాటుచేయుటకు ప్రతిపాదించబడినవని 'గాంధి స్మారక నిధి' అధ్యక్షుడు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ చెప్పారు:

గత రాత్రి ఇక్కడ బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ "ఢిల్లీ, మైసూర్, కర్నాటక, నాగపూర్ విశ్వ విద్యాలయాలతో సహా ఏడెనిమిది విశ్వ విద్యాలయాలు 'గాంధి భవనాలు' కట్టించేందుకు అంగీకరించినవి" అని శ్రీ దివాకర్ చెప్పారు.

అడియాస్కార కోన్నత పాఠశాలలో ప్రదర్శనలు

పరిస్థితుల అజమాయిషికై పోలీసుల బందోబస్తు

హైదరాబాదు, జనవరి 7: ఇంతవరకూ పబ్లిక్ సర్వెంట్‌లోఉన్న అడియా మెమోరియల్ ఉన్నత పాఠశాల (గతంలో పర్ బిలియం బారీటన్ హైస్కూలు) ప్రధానోపాధ్యాయుడు శ్రీ సుబ్బారాయుడును తిరిగినియమిస్తూ విద్యాశాఖ చేసిన నిర్ణయం వల్ల హైస్కూలు ఆవరణలో పరిధిమైన దుస్సంఘటనలు జరగకుండా నివారించటానికి, శాంతిభద్రతల నిర్వహించటానికి పోలీసులు ఆదేశింపబడ్డారు.

శ్రీ సుబ్బారాయుడు ఈ హైస్కూలులో అయిదు సంవత్సరాలకు పైగా పనిచేస్తున్నారు. పాఠశాల సలహా సంఘ అధ్యక్షులు అయిన ప్రాంతీయ ఉపవిద్యాశాఖాధికారి అనేక ఆరోపణలపై శ్రీ సుబ్బారాయుడుగారిని తొలగించారు. విద్యాశాఖాధికారి చర్యపై శ్రీసుబ్బారాయుడుగారిని తిరిగి పదవిలో నియమించాలని విద్యార్థులలో ఒక వర్గం వరుసగా ఆందోళనచేయసాగారు. వీరిలో కొందరు అనేక పర్యాయాలు సమ్మెలు కూడా చేశారు. విద్యార్థులలో మరొకవర్గం ప్రధానోపాధ్యాయునికి వ్యతిరేకంగా ఉంది.

హైస్కూలు పైవేటు యాజమాన్యాన ఉన్నదనీ, అందువల్ల ప్రాంతీయ ఉపవిద్యాశాఖ అధికారికి తమను తొలగించే హక్కులేదనీ శ్రీ సుబ్బారాయుడుగారు చెప్పుకున్నారు. విజ్ఞప్తిపై విద్యాశాఖ డైరెక్టరు శ్రీ సుబ్బారాయుడుగారిని తొలగిస్తూ జారీ చేయబడిన ఉత్తర్వులను రద్దుచేశారు.

నేడు జరిగిన ప్రదర్శనల ఫలితంగా పాఠశాల మూసివేయబడింది. పాఠశాల ఆవరణలో పోలీసులు నియమింపబడి ఉన్నారు.

రాజభవనం వార్తలు

హైదరాబాద్, జనవరి 8: వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ డి. విశ్వనాథరెడ్డి నిన్న గవర్నరును సందర్శించారు. నిన్న సాయంత్రం విశాఖపట్టణం ఎ. వి. ఎస్. కళాశాలకు చెందిన 25 మంది విద్యార్థులు గవర్నర్‌ను సందర్శించారు.

శ్రీమతి లలితా నచార్ హైదరాబాద్ అసిఫ్‌నగర్‌లోని రెమ్యూహాలో జరిగిన నారీసుధార్ సంఘం వార్షికోత్సవానికి హాజరయ్యారు.

వెనుకబడిన వర్గాలసంఘం

హైదరాబాదు, జనవరి 6: ఆంధ్రప్రదేశ్ వెనకబడినవర్గాల సంఘం కార్యవర్గం ఈనెల 11 వ తేదీ సాయంకాలం ఇక్కడ సంఘ కార్యాలయంలో సమావేశం కానుందని దాని అధ్యక్షులు శ్రీ గౌతు లచ్చన్న (ఎం. ఎల్. ఏ) నేడు ప్రకటించారు.

దాల్మియా శిక్ష నిలపడానికి సుప్రీంకోర్టు నిరాకరణ

సొంత వైద్యులచే చికిత్సకు అనుమతి

న్యూఢిల్లీ, జనవరి 9: భారత్ ఇన్‌సూరెన్సు కంపెనీ కేసులో తనకు విధించబడిన రెండు సంవత్సరాల శిక్షనూ అమలు జరుగకుండా ఆపవలెనని అభ్యర్థిస్తూ శ్రీ రామకృష్ణ డాల్మియా పెట్టుకున్న దరఖాస్తును సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. కె. శంకర్ నేడు కొట్టివేశారు.

శ్రీ డాల్మియా పెట్టుకున్న ప్రత్యేక సెలవు దరఖాస్తునూ, వెయలు దరఖాస్తునూ సుప్రీం కోర్టువారు విచారించకముందే ఆయనను అరెస్టుచేసే పక్షంలోఆయనను కారాగృహ వైద్యశాలలో ఉంచి స్వంతి డాక్టర్లచే వైద్యం చేయించుకునే అవకాశం కలిగించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

చేతివృత్తులవారికి జీవనోపాధి

పురపాలక సంఘాల బాధ్యత: పెద్దాపురంలో ముఖ్యమంత్రి వివరణ

(స్వకీయ విలేఖరి)

పెద్దాపురం, జనవరి 4: చర్మ కార్మికులు, రజకులు, కమ్మరి,కుమ్మరి మొదలైన చేతి పనులపై బతికే పేదవారి జీవనోపాధి నిమిత్తం పురపాలక సంఘాలు, సహకార సంఘాలను ఏర్పాటు చేయాలనీ, ఇందుకు ప్రభుత్వం సహకరిస్తుందనీ డిశంబరు 28 వ తేదీన ఇక్కడ పౌర సన్మానానికి సమాధానంయిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు. పిఠాపురంలోని పెదమాలవల్లిలో హరిజనులకు యిళ్ల స్థలాలను యివ్వడం, పురపాలక సంఘాలలోని హరిజనులకు కూడా ఇళ్ల స్థలాలు యివ్వాలన్న నిర్ణయానికి దారితీయవచ్చునన్నారు.

పట్టాలు, నిబంధనల పేరుతో ప్రజానీకానికి తీర్పుకపోవడం తమ అభిమతంకాదనీ, ఇందుకు అవసరమైతే వీటిని ప్రభుత్వం మార్చుతుందనీ, ఇదివరకు అనేక మార్పు మార్పు చేసిందనీ ఆయన స్పష్టం చేశారు.

మురికివాడలను నిర్మూలించాలంటూ, కళరా, మలేరియావంటి వ్యాధులు ప్రబలకుండా—మనకోసమైన ఆ వాడలలోని వారి ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.

పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ముప్పన రామారావు సన్మాన పత్రం చదివారు.

ప్రజానీకానికు తీర్పుదలంలో శ్రీ రామారావు సేవను శ్రీ సంజీవయ్య, అల్లూరి ప్రశంసించారు.

ప్రాగా పరికరాల సంస్థలో ప్రమాదాల నివారణ

హైదరాబాదు, జనవరి 6: ప్రాగా పరికరాల కార్పొరేషన్ వారు, తమ సంస్థలో ప్రమాదాలను నివారించడానికి జరిపే కార్యక్రమాలలో కొంత భాగంగా, జనవరి 1961 ని "రక్షక మాసంగా" పరిగణిస్తున్నారు. ఈ సందర్భంలో కార్పొరేషన్ పనివారల సమక్షంలో ప్రసంగిస్తూ, ఆ సంస్థ జనరల్ మేనేజరు, శ్రీ చి. వెంకట్రామన్, పారిశ్రామిక సంస్థలలో గతిక్షణపు ఆర్థిక ప్రాధాన్యతనుగలదని చెప్పారు. సంస్థలో ప్రమాదాలు నివారించడానికి, ప్రతివారికీ బాధ్యతవున్నదని అన్నారు.

4 ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనకు విదేశీ కంపెనీల సహాయం

నెలాఖరుకు ప్రాథమిక చర్యలు పూర్తి: ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఫ్యాక్టరీల ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 9: దేశంలో ఎరువుల కొరతను నివారించటంలో కనీసం నాలుగు ఎరువుల ఫ్యాక్టరీల స్థాపనకు సంబంధించిన ప్రాథమిక చర్యలు ఈ నెలాఖరుకు పూర్తి అవుతాయని నమ్



ఈమధ్య బెంగుళూరులో దేశంలోని వివిధరాష్ట్ర శాసనసభల సభాపతుల సమావేశం కేంద్ర సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగారు అధ్యక్షత వహించారు. ఈచిత్రం ఆ సమావేశ దృశ్యం.

సింహళ భారతీయుల సమస్యా పరిష్కారం

సెప్టెంబర్ లోగా పూర్తికాగలదని సిరిమావో బండారనాయకే ఆశాభావం

కొలంబో జనవరి 8: సింహళంలోనిభారతీయుల సమస్యను తానూ, తన మంత్రివర్గమూ త్వరలోనే చర్చించగలమని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయికే వెల్లడించారు.

ఈ సమస్యను మంత్రివర్గం పరిశీలించిన తరువాత ఒక అధికారుల ప్రతినిధి బృందాన్ని భారతదేశం పంపుతామనీ, ఆప్రతినిధులుభారత ప్రభుత్వంతో ప్రాథమిక సంప్రతింపులు జరిపి మంత్రుల స్థాయి సంప్రతింపులకు మార్గం సుకరం చేయగలరనీ ఆమె అన్నారు. ఆ తరువాత తమ స్వంత న్యాయకత్వాన ఉన్న ఒక సింహళ మంత్రివర్గ ప్రతినిధి బృందం సింహళ భారతీయుల సమస్యను భారతప్రభుత్వంతో చర్చించగలదని కూడా శ్రీమతి సిరిమావో అన్నారు.

'ఈసమస్య పరిష్కారం కాగలదని నాసంపూర్ణ విశ్వాసం. సక్రమంగా పూనుకుంటే ఈ సమస్యను లేదీపేయవచ్చునన్న విశ్వాసం ఇటీవల నాభారత పర్యటనలో కలిగింది. ఉభయపక్షాలూ ఇచ్చిపుచ్చుకునే పద్ధతిలో ఈ సమస్య విషయమై ఒక పరిష్కారానికిరావచ్చు. భారతీయులకు మనదేశం ఎడలగల అత్యధిక సహృదయతను నేను ప్రత్యక్షంగా చూశాను. ముఖ్యంగా నాప్రభుత్వం అంటే వారికెంతో అభిమానం. ఈ విధమైన సహృదయంతో, రాజనీతిజ్ఞతతో ఉన్నారు. భారతప్రధాని శ్రీ నెహ్రూ. మన సంబంధాలను గృఢతరం చేసుకోవాలని మనం అందరమూకూడా వాంఛిస్తున్నాం. ఈ పరిస్థితిలో పరిష్కారం సాధ్యమని నా భావం" అని శ్రీమతి బండారనాయకే తమ ప్రతినిధితో అన్నట్లు సిలోన్ అబ్జర్వర్ నేడు ప్రకటించింది.

ఆగస్టు నెలలోకానీ లేక సెప్టెంబరు నెలలోకానీ భారతీ సిలోన్ సంప్రతింపులు పూర్తి కావాలని తాము కోరుతున్నామనీ, ఈసమస్య మానవత్వానికి సంబంధించింది కాబట్టి దాన్ని పరిష్కరించటానికి సాధ్యం కాదని శ్రీమతి బండారనాయకే అభిప్రాయపడ్డారు.

చూశారా? అంజలి పత్రికలో రుణానుబంధం

వెకో విరోచన చాక్లెట్ కడుపులో మెరిపెట్టదు. ఆకలిగా వుండదు. అన్ని కొట్లలో దొరకును. ఇండియన్ డ్రగ్ కంపెనీ, విజయవాడ—2.



ఎస్ట్రెలా బ్యాటరీస్ లిమిటెడ్, బొంబాయి, మద్రాసు, ఢిల్లీ, కలకత్తా, కాన్పూర్.
SB.G.3. TEL

దివిసీమలో కాపు సారా బట్టీలు

పోలీసుల దాడులు: మొత్తం 14 మంది అరెస్టు

బందరు, జనవరి 5: మద్యనిషేదశాఖ డి. ఐ. జి. సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ పైకరదాచార్యులు, బందరు తాలూకా సబ్—ఇన్స్పెక్టరు అవనిగడ్డ సబ్—ఇన్స్పెక్టరు, రిజర్వు పోలీసుల సహాయంతో గత వారం దివి తాలూకాలోని మందపాకం, పోటుమీద గ్రామాలపై ఆకస్మాత్తుగా దాడిచేసి 13 కాపు సారా బట్టీల నుంచి 1600 గ్యాలనుల కాపు సారాను 50 గ్యాలనుల వూటను పట్టుకున్నారు. 14 మందిని అరెస్టు చేశారు. ఈ కేసులను కోడూరు పోలీసు వారికి అప్పగించారు.

బందరు టవున్‌లో అనేక షాపులపై కూడా దాడిచేసి మరికొంత సరుకు స్వాధీనం ఇంతపెద్ద కేసును పట్టుకున్నందుకు చేసుకున్నారు. ఈప్రాంతప్రజలు ఆనందిస్తున్నారు. ఎప్పుడూ పోలీసుశాఖ ఇంత అప్రమత్తతతో వ్యవహరిస్తే కాపు సారా బెడద త్వరగా అంతమొందించవచ్చని అనుకుంటున్నారు.

'రాజమండ్రినుంచి శ్రీ వార్తాప్రచార్'

రాజమండ్రి, జనవరి 5: శ్రీ ఆకొండి లక్ష్మీ భాస్కరరావు సంపాదకుడుగా ఇక్కడ నుంచి స్థానిక దిన పత్రికగా "శ్రీ వార్తాప్రచార్" ప్రచురణకు శ్రీ శ్యామలాటాకీస్‌లో శ్రీ దేవత రామమోహనరావు (వాణిజ్య మండలి అధ్యక్షులు) అధ్యక్షతను జరిగిన సభలో శ్రీ రుద్రరాజు రామలింగరాజు (జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) ప్రారంభోత్సవం చేశారు. సర్వశ్రీ డాక్టర్ కె. వి. చెరియన్, కాపాని అప్పారావు, పువ్వాడ నరసింహమూర్తి, పలుమూరి సీతారాజు, ఎం. బి. బి. యస్, ఆర్. శర్మ, కనకం అప్పంస్వామి, మల్లిసీడి రామారావు ప్రభృతులు పత్రికకు ఆశీర్వదించారు.

చట్టవిరుద్ధంగా వసూలుచేసిన అదనపు మోదపు పన్ను

మందరా ఇప్పించాలని ప్రభుత్వానికి ఫిల్మ్ ఎగ్జిబిటర్ల సంఘం కార్యదర్శి విజ్ఞప్తి

రాజమండ్రి, జనవరి 7: తూర్పు గోదావరిజిల్లా ఫిల్మ్ ఎగ్జిబిటర్ల సమావేశం ఫిబ్రవరి17 వ తేదీన ఇక్కడ జరుగుతుంది. తూర్పు గోదావరి జిల్లాలో మాత్రమే కాక, ఆంధ్రప్రదేశ్ మొత్తంమీద ఎగ్జిబిటర్లలో సమైక్యతను సాధించి, భవిష్యత్తులో వారి భద్రతను, అభివృద్ధిని సాధించడానికి ఉద్దేశించిన ఈ సభకు రామచంద్రపురం రాజా (ఎం. ఎల్. ఏ) అధ్యక్షత వహిస్తారు.

గత మంగళవారం శ్రీ విజయా టాకీస్ హాలులో జరిగిన స్థానిక ఫిల్మ్ ఎగ్జిబిటర్ల సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ వాణిజ్య మండలి మాజీ—ఉపాధ్యక్షులు శ్రీ టి. అశ్వత్థనారాయణ, ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఎగ్జిబిటర్ల సంఘం కార్యదర్శి శ్రీ టి. ఆదినారాయణ, శ్రీ ఎం. ఫణిభూషణరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

జిల్లా మహాసభకు తగిన ఏర్పాట్లు చేయడానికి కింది వారితో ఈ సమావేశంలో ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు.

అధ్యక్షులు పువర్తి వెంకట సుబ్బారావు (కుమారి టాకీస్, స్వామి టాకీస్, రాజమండ్రి), ఉపాధ్యక్షులు: బి. శోభనాద్రి (లక్ష్మీ టాకీస్, పూర్ణా థియేటర్, కాకినాడ), కార్యదర్శులు: పి. నారాయణమూర్తి (క్యామల టాకీస్, రాజమండ్రి), ఎం. సీతారామయ్య (అశోకా టాకీస్, రాజమండ్రి), కోశాధికారి—జాంపూడి వెంకటేశ్వరరావు (విజయ టాకీస్, రాజమండ్రి), సభ్యులు—ఎన్. పి. శ్రీనివాసరావు (మినర్వా), పైడా చలమయ్య (మెజిస్టిక్, కాకినాడ) ఇ. నారాయణరావు ([illegible], కాకినాడ), జి. జగన్నాథ రాజా (మారుతి, కృష్ణా పిక్చర్స్ పాలెస్ అమలాపురం), ఎం. సోమరాజు (సోమరాజు టాకీస్ పెద్దాపురం, పి పురం, తుని. వీరాజు టాకీస్, సామర్లకోట) నిడదవోలు, నరసింహం (మినర్వా టాకీస్, కృష్ణ పిక్చర్స్ ప్యాలెస్, రాజమండ్రి పురపాలక సంఘం అధ్యక్షులు) బి. హెచ్. ఆదినారాయణ (వీరభద్ర టాకీస్, రాజమండ్రి), బండారు గిరిబాబు (శ్రీ లక్ష్మీ టాకీస్, రాజమండ్రి), ఎ. భాస్కర రామయ్య (శ్యామల టాకీస్, రాజమండ్రి), వి. నాగేశ్వరరావు (హనుమాన్ పిక్చర్ ప్యాలెస్, రాజమండ్రి), పువర్తి వెంకటకృష్ణానందరావు (స్వామి, కుమారి టాకీసు), శ్రీమతి ఎన్. చంద్రమతి (రామా టాకీస్, రాజమండ్రి).

ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఎగ్జిబిటర్ల సంఘ గౌరవ కార్యదర్శి శ్రీ టి. ఆదినారాయణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి (రెవెన్యూ బోర్డు) సమర్పించిన ఒక నివేదికలో రాష్ట్రంలో ఫిల్మ్ ఎగ్జిబిటర్లనుంచి పన్నులు వసూలుచేసే అధికారులు వినోదపు పన్ను క్రింద బలవంతంగా చట్ట విరుద్ధంగా వసూలుచేసిన అదనపుమొత్తాలను వెంటనే ముదరా యివ్వాలనే ఉత్తరువులు జారీచేయాలని కోరారు. కొత్తనాణెముల చట్టం అమలులోనికి వచ్చిన నాటినుంచి వసూలు చేసిన అదనపు మొత్తాలను మదింపు వేసి చెల్లించాలన్నారు. ఇలా చేయడం ద్వారా ఈ మొత్తాలు రాబట్టడానికి ఫిల్మ్ ఎగ్జిబిటర్లు సివిల్ దావాలు వగైరాలు వేయవలసిన అవసరం లేకుండా నివారించాలని కోరారు.

ఇందుకు సంబంధించిన పూర్వగాథ ఈ నివేదికలో యిలా ఉంది:—

వినోదపు పన్ను అదనంగా వసూలు చేయడం చట్ట విరుద్ధమని దాని ముదరా ఇవ్వాలని గుంటూరులోని ఒక ఎగ్జిబిటరు దావా వేశారు. ఈ దావాలో ఎగ్జిబిటర్లు గెలిచారు. ఆయన వాదనను కోర్టువారు అంగీకరిస్తూ ఆ అదనంగా వసూలుచేసిన మొత్తం ముదరా యివ్వాలని ఉత్తరువు చేశారు.

ఈ తీర్పుమీద అప్పీలును రాష్ట్ర ప్రభుత్వం ముందుగా దాఖలు చేసింది. కాని ఆ తర్వాత రెవిన్యూబోర్డు సలహా మీద ఉపసంహరణ జరిగింది. కోర్టువారు దీనిని కొట్టివేశారు. కనుక కోర్టు తీర్పుకు ఇప్పుడు ఉభయపక్షాలు బద్ధులు కావలసి ఉంది.

ఇచ్చాపురం, జనవరి 5: శ్రీకాకుళం సర్వేయరు డి. ఎ. దాస్ తమ కోర్కెలను పరిశీలించాలని కోరుతూ, నిరసనదీక్ష వూనారు. వారి ప్రాణాన్ని కాపాడాలని కోరుతూ ఇచ్చాపురం సర్వే సిబ్బంది సమావేశమై తీర్మానించింది.

ఆశయ నిర్వహణం పూర్తిగా సాగాలి

మద్రాసు బాలభటులకు బాడెన్ పావెల్ సతి ఉద్బోధ

మద్రాసు, జనవరి 6: ప్రపంచ చీఫ్ గైడ్, శ్రీమతి బాడెన్ పావెల్ నిన్న సాయంకాలం మద్రాసు రాష్ట్ర భారత స్కౌట్స్, గైడ్సు సంఘాన్ని సందర్శించారు. వారు సాయంకాలం 4-30 గంటలకు సౌత్ బీచ్ గోడ్డులోని స్టేట్ ప్రధాన కార్యాలయం ఆవరణలో అడుగు పెట్టగానే దారికిరువైపుల్ల నీలి రంగు చీరెలు, తెల్ల జాకెట్టులో బాలురు తీర్చిన గైడ్సు సంక్రాంతి గీతంతో స్వాగతం పలికారు. శ్రీమతి పావెల్ గౌరవార్థం తేనేటివిందు జరిగింది.

సాయంత్రం 5-30 గంటలకు సమావేశం ప్రారంభం అయ్యింది. నీలిరంగు గౌను, నడుముకు బెల్టు, తలపైన హాట్ ధరించిన శ్రీమతి పావెల్ స్కౌట్సు, గైడ్సు స్వాగతగీతాల మధ్య వేదిక మీదకి నడచివస్తోంటం నేత్రపర్వంగా వుంది. స్కౌట్సు, గైడ్సు తెరపుస ఒక గైడు శ్రీమతి పావెల్ మెడను నీలిరంగు కాయితంపూల దండతో అలంకరించారు. స్కౌట్సు, గైడ్సు కౌంపు ఫైరు వెలిగించాక కొన్ని కార్యక్రమాలు ప్రదర్శించారు.

తర్వాత శ్రీమతి పావెల్ ప్రసంగించారు. స్కౌట్సు, గైడ్సును ఉద్దేశిస్తూ వారు 'చిరునవ్వుచిందే మీ ప్రసన్న వదనాలను చూసి నేను ఆనంద సంభ్రమాలకు లోనవుతున్నాను. ఈ సంఘంలో చేరి ఎలా సేవచేస్తున్నారో చూడటానికి వచ్చాను. ఈ పుద్యమంలో అనుభవమున్న వయోవృద్ధులు, స్కౌట్సు, గైడ్సు ఈ పవిత్రశిక్షణాన్ని సంతృప్తికరంగా, నెఱవేర్చటానికి కృషి చేయాలి' అన్నారు. తాను ప్రేమ, సత్ప్రవర్తనని, సత్సేవల దూతగా వచ్చానని చెప్పారు. ఈ పుద్యమస్థాపకుడు శ్రీ బాడెన్ చేసిన కృషిని స్మృతికి తెచ్చుకుంటూ, నేడు ఈ పుద్యమం ప్రపంచం మూల మూలలా ప్రాకినందుకు సంతోషం వెలిబుచ్చారు. ఈ పుద్యమం భారతదేశంలో ప్రవేశపెట్టినందుకు నాయకులను, తదితరులను అభినందించారు. వివిధదేశాలలోని ఈ పుద్యమం తెరపు దూతగా వారందరి శుభాకాంక్షలను అందచేశారు. ఇందులో చేరిన ప్రతిఒక్కరూ ప్రేమ, సుహృద్భావాలను పెంపుచేసుకుని ఈ పుద్యమానికి పుష్టి చేకూర్చాలని, ఈ మహాదాశయ నిర్వహణలో తమ కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

వారి ప్రసంగానంతరం శ్రీ గణపతి పిళ్ళై కృతజ్ఞాభివందనలు తెలుపటంతో సమావేశం ముగిసింది.

బందరుకు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి రాక

బందరు, డిసెంబర్ 27: ఐక్య సంఘటన నాయకులు, మాజీ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి 28 వ తేది సాయంత్రం (శుక్రవారం) ఇక్కడ వచ్చారు. స్థానిక కాంగ్రెసు నాయకులు, శ్రీయుతులు చిన్నకోట వెంకటస్వామి నాయుడు, పి. యల్. నరసయ్య నాయుడు, పురపాలక సంఘాధ్యక్షులు పన్నాల వేణుగోపాలరావు, శాసన సభ్యులు డాక్టరు రాళ్లపల్లి అచ్యుత రామయ్య రవూజారి బంగళాలో వారిని కలుసుకొని మంతనాలు జరిపారు. రాత్రిభోజనానంతరం, శ్రీ సుబ్బారెడ్డి చిన్నకోట వెంకటస్వామి నాయుడు మొదలైన వారితో కలసి బంటుమిల్లి గ్రామంపల్లి అక్కడ శాసనసభ్యులు శ్రీ పిన్నింటి పనిజేశ్వరరావుతో మాట్లాడి రాత్రి తిరిగి వెళ్లిపోయారు.

నిజామాబాదులో స్వతంత్ర పార్టీ రాజకీయ పాఠశాల

విజయవాడ, జనవరి 5: తెలంగాణాలో స్వతంత్రపార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడానికిగాను నిజామాబాదుజిల్లా స్వతంత్ర పార్టీ ఆధ్వర్యాన జనవరి 19 నుంచి 21 వరకు నిజామాబాదులో రాజకీయ పాఠశాలను నిర్వహిస్తారు. ఇతర ప్రాంతాలవారు కూడా దీనిలో చేరవచ్చు. దీనికి శ్రీ రాజగోపాలనాయుడు (ఎం. ఎల్. ఏ.) ప్రిన్సిపాల్‌గా వుంటారు. శ్రీయుతులు ఎన్. టి. రంగా, పొలవాస రామచంద్రారెడ్డి, టి. కృష్ణమ్మ ప్రభృతులు అధ్యాపకులుగా వుంటారు.

కర్నూలు పట్టణ పారిశుద్ధ్యం

పురపాలకుల ఏర్పాట్లు: అధికారసంఘం కృషి

కర్నూలు, జనవరి 1: కర్నూలు పురపాలక సంఘ సమావేశం అత్యవసరంగా శ్రీ మహబూబ్ అలీఖాన్ అధ్యక్షతన నిన్న జరిగింది. 32 మందికిగాను 25 మంది సభ్యులు హాజరయ్యారు.

సమావేశ ప్రారంభంలో ప్రతిపక్ష సభ్యుడు శ్రీ ఎ. కృష్ణారావు ఈ సమావేశం చట్టరీత్యా ఏర్పాటుచేయకూడదని, ప్రతిపక్ష సభ్యులు దాదాపు 16 మంది సంతకాలుచేసిన అభ్యంతర తీర్మానాన్ని ఇచ్చారు.

శ్రీయుతులు కృష్ణారావు, టి. మహాదేవరావు మాట్లాడుతూ, సమావేశ ప్రారంభంలో ఇదివరలో పారిశుద్ధ్యసమస్యల కోరికల తీర్మానాన్ని గురించి చర్చించాలన్నారు. అంతట ఏకగ్రీవంగా ఆ తీర్మానాన్ని బలపరచారు.

తర్వాత జిల్లా కలెక్టరు స్థానిక పురపాలక సంఘ పరిపాలన వ్యవహారాలను, అభివృద్ధి విషయాలను గురించి ధైర్యదుచేసిన విషయాలపై సభ్యులు చర్చిస్తూ, గత కౌన్సిల్ ఎన్నికలకంటే ఆరుమాసాలుముందే అందరు రాజీనామాచేయడం, తరిగి ఎన్నికలు రావడం, దానివల్ల కౌన్సిల్ సమావేశం ఆలస్యంగా జరుగడంవల్ల, పరిపాలన విషయంలో కొంత ఆలస్యం జరిగినమాట వాస్తవం. కాబట్టి ఇప్పుడు ఆర్థికపరిస్థితులనుబట్టి పట్టణాభివృద్ధి జరుగుతుందని తీర్మానించారు.

పురపాలకసంఘ 'బైలాస్' ప్రకారం యస్. ఎ. పి. క్వార్టర్సులు వెయ్య గ్యాలనుల నీరుకు రు. 1—14—0 ప్రకారం వసూలు చేయాలని మున్సిపల్ కౌన్సిల్ ఉత్తర్వు జారీచేసింది. అయితే ప్రభుత్వం రు. 1—4—0 ప్రకారమే వసూలుచేయమని తెల్పింది. అయినా 1959 'బైలాస్' ప్రకారమే వసూలు చేయాలని కౌన్సిల్ తీర్మానించింది.

స్థానిక పురపాలకసంఘ పైన్యూలులో వచ్చే జూన్‌నుండి 7 వ ఫేజ్‌ను ప్రారంభించేందుకు, అందుకు అయ్యే ఖర్చులు భరించేందుకు సమ్మతించారు.

పట్టణంలో పారిశుద్ధ్యపు ఏర్పాట్లకు కావలసిన పరికరాలు మొదలైన వాటికి రు. 4,2658 లు సక్రమమైన పద్ధతుల్లో ఖర్చు పెట్టేందుకు, ఆ విషయాల చర్చకు క్రింది సభ్యులతో ఉప సంఘాన్ని వేశారు. శ్రీయుతులు పాలాది రామయ్య, కె. పోల్‌రావు, టి. పట్టాభిరామయ్య, జి. శంకరయ్య, యం. జానీమియ్యా.

మురికి పేటల అభివృద్ధి

కర్నూలుపట్టణంలో మురికి పేటలను శుభ్రపరిచేందుకు తీవ్రంగా కృషి చేయడానికి జిల్లా కలెక్టరు ఆధ్వర్యతన ఒక ప్రత్యేక సలహాసంఘం ఏర్పడింది. దీనిలో జిల్లా కలెక్టరు, మున్సిపల్ కమీషనర్, మున్సిపల్ ఇంజనీరు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లు వున్నారు.

పట్టణంలో 13 ప్రదేశాలు మురికిగా వున్నవని, దాదాపు 5 వేల మంది వారిలో నివసిస్తున్నట్లు, అంచనా వేశారు. తర్వాత పట్టణంలోని ముఖ్యప్రదేశాలు శోభాయమానంగా వుండాలని కొండారెడ్డిబురుజు దగ్గరవున్న తాత్కాలిక దుకాణాలన్నీ తీసివేయించారు. దానివల్ల బస్సుస్టాండు కలకలలాడుతున్నది.

ఏలేశ్వరం టెలిఫోన్ ఎక్స్ఛేంజి

ఏలేశ్వరం, జనవరి 4: ఏలేశ్వరంలో ముందుగా టెలిఫోన్ పబ్లిక్ ఆఫీసును ఏర్పాటుచేసి, ఆ తర్వాత టెలిఫోన్ ఎక్స్ఛేంజీని నెలకొల్పే యోచన కలదని విశాఖపట్టణం టెలిఫోన్ డివిజనల్ ఇంజనీరు శ్రీ పి. వి. రాయుడు ఇక్కడికి వచ్చినప్పుడు తెలియజేశారు. ఈ టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఏర్పాటువల్ల తూర్పు గోదావరిజిల్లాలోని పత్రిపాడు ఎల్లవరం తాలూకాలకు టెలిఫోన్ సౌకర్యం సమకూరుతుంది. శ్రీ రాయుడు ఇక్కడకు వచ్చినప్పుడు స్థానిక పుర ప్రముఖులు, వర్తక ప్రముఖులు ఈ విషయాన్ని ఆయనకు వివరించారు.

బందరు భీమా ఉద్యోగుల ప్రదర్శనాలు

బందరు, జనవరి 5: అఖిల భారత జీవితభీమా కంపెనీ ఉద్యోగులసంఘ ఆంధ్రరాష్ట్ర శాఖ ఇక్కడ జీవితభీమా సంస్థ ఉద్యోగులు తమ కార్యాలయం వద్ద సోమవారం సాయంత్రం ప్రదర్శనాలు చేశారు. 'తమకోర్కెల పట్ల ప్రభుత్వం దృష్టియించాలని' "జాతీయ సమైక్యతకు సహకారం మంజూరు" చేయాలని నినాదాలు చేశారు.

"అన్నట్టు నా హెర్క్యులిస్ తాళం వేశానో లేదో చూసుకొని వస్తా"

హెర్క్యులిస్ ఆకర్షణ అమూల్యమైన తరాత్తి

మీరు సైకిలు కొనుక్కోవాలంటే మీరూ మీ వాళ్లూ కూడా అనేకవిధాల ఇబ్బంది తగ్గించుకోవలసి రావచ్చు - ఖర్చులతవండి, కాస్త వంటకాలతవండి, ఏలా పోతే అవండి, నగ కట్రా అవండి....

అందుచేత ఆ కొనేదేదో ఉత్తమోత్తమమైనదే కొనాలనిపించడం సహజం. హెర్క్యులిస్ కొనండి. అందుకే ఇంపైన రూపం, ఎదురుగాలిలో కూడా సునాయాసంగా వెళ్లడానికి అనువుగా తీర్చిదిద్దిన రూపరేఖలు, హాయిగా, సాఫీగా సాగిపోయే నడక - ఇవి దీనికి ప్రథమస్థానం సంపాదించిపెట్టాయి. ప్రపంచవ్యాప్తంగా 134 పైచిలుకు దేశాల్లో హెర్క్యులిస్‌నే మిగతావాటిమీద ఎన్నుకోవడానికి ఇష్టపడుతున్నారు.

ఇండియాలో అన్నిటికన్నా పెద్దదైన ఫ్యాక్టరీలో, సర్వాంగ సమగ్రమైన సాధన సంపత్తితో నిర్దిష్ట ప్రమాణాలకు తూ. డ తప్పకుండా తయారుచేసిన విభాగాలతో హెర్క్యులిస్ సైకిలు నిర్మించబడుతోంది.

"స్ప్రా-గ్రేనా రైజింగ్" పద్ధతిలో ఉన్న పట్టుదనికి ఏమాత్రం అస్కారం లేకుండా కట్టుదిట్టం చేస్తారు. అపైన మమ్మారు ఎనామెల్ చేయడంవల్ల సైకిలు దగదగా మెరుస్తూ వుంటుంది.

మీ సైకిలు పెట్టుబడిలాటిది. హెర్క్యులిస్ మీ పొమ్ముకి పూర్తి విలువనిస్తుంది.



హెర్క్యులిస్

సైకిలంటే ఎక్కువైనది—
అది మీ ప్రాణమిత్రుడు

తయారీ:
టి.ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా
అంబత్తూరు - మద్రాసు దగ్గర

నేడే చూడండి

నేను డాక్టర్ ఆనందును పెండ్లాడింది డబ్బుకోసము అంతస్తుకోసమూ కాదు- నాతోపనికూడా డబ్బుకోసం కాదు- పిల్లవాడికోసమే- నన్ను అమ్మా అని పిలిచేవాళ్లులేరు- నాభర్త సంతానమే నా సంతానమని బాబును నాకిష్టమంటున్నాను

మహాబాబు చూసిమారే నిర్ణయించండి! మాయ

ఆ అద్భుత ఆనందం

కొత్త టాయిలెట్ సబ్బు మాయ నుంచి వచ్చే మీగడ నురుగువల్ల మీ చర్మానికి స్నిగ్ధమృదుత్వం వుప్పొంగుతూ లభిస్తాయి

స్వదేశీ అయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S RadhaKrishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor Smabhu Prasad, Phone Madras 2544 & 21747 Hyderabad: 5703.